

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 95 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 26, ఫిబ్రవరి 2025 | పేజీలు 9 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# మేధావుల ఓటు.. ఎటువైపు !



టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు గుర్రాలెవరు

డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

- నిఖార్సైన నాయకుల్ని ఎన్నుకోండి.
- 10 ఏండ్లుగా ప్రభుత్వ విద్య పతనానికి కారకులు ఎవరు.
- డబ్బులు ఆశించకుండా ఓటింగ్లో పాల్గొనండి.
- విద్యావ్యవస్థను బలోపేతం చేయగల సమర్థులకు అవకాశం ఇవ్వండి.
- గ్రామస్థాయిలో ప్రభుత్వ విద్యా బలోపేతం చేయబడాలి.
- ప్రభుత్వ విద్య అభివృద్ధిలో చిత్తశుద్ధి కలిగిన ప్రభుత్వమేది.
- దేశంలోనే మొదటిసారిగా తెలంగాణలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ ప్రారంభం కాబోతుంది.
- విద్యావంతులు,మేధావుల ఎన్నికలను రాజకీయాలతో పోల్చొద్దు.
- డాక్టర్ బరిగెల శివ.

హైదరాబాద్
(జై భీమ్ డెస్క్)

మేధావులు ప్రభుత్వ విద్య బలోపేతానికి ఓటు హక్కుతో సమాధానం ఇవ్వాలని డాక్టర్ బరిగెల శివ సూచించారు. హోరా హోరీగా సాగిన టీచర్స్,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ముగిసిపోయిందని ఎన్నికల పోలింగ్ కొరకు నాయకులంతా ఎదురుచూస్తున్నారన్నారు. 10 సంవత్సరాల కాలం పాటు తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థ కుంటుపడిందని అన్నారు. గత ప్రభుత్వంలో గురుకులాలు మినహాయిస్తే వేల సంఖ్యలో ప్రభుత్వ పాఠశాలలు మూసి వేయబడ్డాయి అన్నారు. ఉన్నత విద్య నామరూపం లేకుండా పోయిందన్నారు. ఎంసెట్ పేపర్ల లీకేజీలు మొదలుకొని ప్రైవేటు యూనివర్సిటీల పరంపర కొనసాగడం వల్ల ప్రభుత్వ విద్య గ్రామీణ ప్రాంతంలో ఉన్న పేద విద్యార్థులకు దూరమైందన్నారు. ఏ రాజకీయ నాయకుడైన ప్రత్యక్ష ఎన్నికల్లో పాల్గొనే ముందు అనేక వాగ్దానాలు చేయడం అలవాటుగా మారిపోయింది అన్నారు. ఇచ్చిన మాటను విడబెట్టుకోవడంలో ఎంతో చిత్తశుద్ధి దాగుంటుందన్నారు. మేధావులు ప్రభుత్వ విద్యను కాపాడడంలో పోరాటాలు ఉద్యమాలు చేయాల్సిన పనిలేదని కేవలం ఒకే ఒక్కసారి వచ్చినటువంటి ప్రత్యక్ష ఎన్నికల సదవకాశాన్ని డబ్బులు తీసుకోకుండా ఓటింగ్ లో పాల్గొంటూ అన్ని పార్టీలకు అతీతంగా నిజాయితీ గలిగిన నాయకుల్ని ఎన్నుకోవాలన్నారు. ఖమ్మం,వరంగల్,నల్గొండ, జిల్లాలలో కొనసాగనున్న టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నామినేషన్ దాఖలాలు చేసి ప్రచారం చేసిన నాయకులు ఎవరికి వారే గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారన్నారు. నిజాయితీ గలిగిన వ్యక్తులను టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాల్సిన బాధ్యత టీచర్లపై ఉందన్నారు. కనువిడుపుగా కాకుండా గ్రూపు రాజకీయాలకు అవకాశం

- మిగతా 5లో..

## విద్యుత్ శాఖ మాదిగ ఇంజనీర్లు ఉద్యోగుల ఆధ్వర్యంలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారికి సన్మానం

వివరాలు 6లో



## ఎవరు ఈ ప్రసన్న హరికృష్ణ...

ఎందుకింత చర్చ.. వార్తాల్లో వ్యక్తి ఎందుకవుతున్నారు..

## మాదిగ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

- మాదిగ అమరవీరుల సంస్మరణ సభలో అమరవీరుల చిత్రపటాలకు శ్రద్ధాంజలి ఘటించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ.
- మంత్రి దామోదర్ రాజనర్సింహ స్వయంగా మాదిగ అమరవీరుల కుటుంబ సభ్యుల కాళ్లు కడిగి ఘనంగా సన్మానించారు.
- ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అమరులైన 6గురు అమరవీరుల కుటుంబ సభ్యులకు ఒక్కో కుటుంబానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ.
- అమరవీరుల కుటుంబ సభ్యులతో ఆత్మీయ పలకరింపు .
- మాదిగ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం.
- సుప్రీంకోర్టు తీర్పును ఇచ్చినా గంట వ్యవధిలోనే రాష్ట్ర శాసనసభ వేదికగా ప్రకటన చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి గారిది.
- ఎస్సీ వర్గీకరణ అమలు లో రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కొత్త చరిత్ర రాయబోతున్నాం.
- మాదిగ అమరవీరుల సంస్మరణ సభలో దామోదర్ రాజనర్సింహ వెల్లడి.



5

## శివయ్య... కండ్లు మూసుకొని పడుకో..!

- గోమాత గోస పడుతుంటే కనపడుతలేదా...
- మూగ జీవాల రోదన...ఇది ఎవరి పాపం
- రక్షణ లేక రాలిపోతున్న గోవులు
- ఆలయ ప్రాంగణంలో గోశాల పేరుతో దందా చేస్తున్న డివిఆర్ శర్మ..
- తిండిలేక పదుల సంఖ్యలో మృత్యువాత...
- రహస్యంగా ఇన్సూరెన్స్ క్లైమ్ డబ్బులు కాజేస్తున్నట్లు ప్రచారం..!?
- ఆర్యవైశ్య సత్రం వెనుక పాడు బడిన బావిలో పదుల సంఖ్యలో గోవుల కళేబరాలు
- బావి పొదల్లోంచి వచ్చిన దుర్వాసన..
- మహా శివరాత్రి పర్వదినం వేళ ఇదేమీ దారుణం

వివరాలు 6లో



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# సంపాదకీయం

## ఆచరణాత్మక మానవతావాది హేమలతా లవణం

జోగినీ దురాచార నిర్మూలన, నేరస్థుల సంస్కరణల కోసం అవిరళ కృషి జరిపిన మహిళా సంఘ సంస్కర్త, ప్రముఖ రచయిత్రి డాక్టర్ హేమలతా లవణం. స్వాతంత్ర్యానంతర భారత దేశంలో సంఘ సంస్కరణ ఉద్యమానికి అవిరళకృషి చేసిన ప్రముఖ సామాజిక సేవకురాలు. సంఘం విస్మృతుల్కెన దళితులను, గిరిజనులను సంస్కరణోద్యమ అజెండాలో చేర్చి సమకాలీన భారత చరిత్రలో ఒక ప్రధాన మ్కెలురాయిగా మిగిలారు. సుప్రసిద్ధ కవి గుఱ్ఱం జాషువా కుమార్తెగా, సంఘసేవకుడు గోపరాజు రామచంద్రరావు (గోరా) కోడలిగా, లవణానికి జీవన సహచరిగా, అన్నింటినీ మించి సాంఘిక సంస్కర్తగా చిరపరిచితులు ఆమె. ఆస్తికురాలిగా జీవితం ప్రారంభించి, వాస్తవికత, సంఘదృష్టి, వ్యక్తిత్వాన్ని పెంపొందించుకున్న ఆమె నాస్తికురాలిగా మారారు. ప్రశ్నించే చైతన్యం, పరీక్షించే మనస్తత్వం, సమాజంలో అణగారిన ప్రజల అభ్యున్నతికి పాటుపడాలన్న తపన, దారిద్ర్యాన్ని, అసమానతలను తొలగించి తోటి మానవులకు తోడ్పడాలన్న ఆలోచన ఆమెను క్రొత్తపుంతలు తొక్కడానికి పురికొల్పాయి. తనలో నిహితమైన శక్తి సామర్థ్యాలను, సంఘ సంస్కరణాభిలాషను, సమాజ కళ్యాణ కార్యక్రమాలను పెంపొందించేందుకు ఆమె ముందడుగు వేశారు. స్టువర్టుపురం దొంగతనాలు వృత్తిగా జీవించిన కుటుంబాలను మంచి మార్గంలో పెట్టిన మనత హేమలతదే. హేమలతా లవణం (ఫిబ్రవరి 26, 1932 – మార్చి 20, 2008) గుంటూరు జిల్లా వినుకొండలో జాషువా మరియమ్మలకు 1932 సంవత్సరం ఫిబ్రవరి 26 న ఆఖరి సంతానంగా జన్మించారు. ఆమె ప్రాథమిక, మాధ్యమిక విద్య గుంటూరులో సాగింది. మద్రాసు క్వీన్స్ కళాశాలలో బి.ఏ బంగారు పతక గ్రహీత. నాస్తికత్వం, ప్రజాస్వామ్య విలువలు, గాంధేయ వాదం తదితర విలువలకు కట్టుబడిన గోరా కుమారుడు లవణంతో ఆమె వివాహం జరిగింది. వర్ణభేదాలను అతిక్రమించి జరిగిన ఆమె వివాహం అప్పట్లో సంచలనం కలిగించింది. వినోబా భావే భూదాన యాత్రలో ఆయనతో పాటు చంబల్ లోయలో పర్యటించి బందిపోటు దొంగల్లో మానసిక పరివర్తన తెచ్చేందుకు కృషిచ్చేశారు. 1961లో వాసవ్య విద్యాలయాన్ని స్థాపించి సమత, మమతల కోసం పాటు పడ్డారు. శ్రీకాకుళం, కృష్ణా జిల్లాల్లో ఆర్థిక సమతా మండలి అని సేవా సంస్థను స్థాపించి వెనుక బడిన వారిలో, నిమ్న కులాల్లో చైతన్యం కోసం పలు కార్యక్రమాలు చేపట్టారు. 1981లో కావలిలో 'నవవికాస్' అనే సంస్థను స్థాపించి దాని ద్వారా అణగారిన వర్గాలను ఆదుకొన్నారు. జోగినులను, వారి పిల్లలను ఆదుకోవడానికి 'సంస్కార్' చెల్లి నిలయం అనే సంస్థలు ఏర్పరచారు. అంధ విశ్వాసాలు 'బాణామతి' మహిళల జీవితాలను ధ్వంసం చేస్తోన్న వైనాన్ని గుర్తించి వాటిని ఆరోగ్య సమస్యగా గుర్తింప చేయడానికి కృషి చేశారు. రెండు వేలకు పైగా జోగినులను సంస్కరించడమే కాక ప్రభుత్వం చేత వారికి పొలాలు ఇప్పించి, జోగినులకు వివాహాలు జరిపించారు. సంస్కార్ సంస్థను స్థాపించి, నిజామాబాదు జిల్లాలో జోగినీ వ్యవస్థ నిర్మూలణకు ఆమె చేసిన కృషి ఫలితంగా "ఎన్టీ రామారావు ప్రభుత్వం జోగినీ వ్యవస్థ నిర్మూలణ చట్టాన్ని" తెచ్చింది. వర్ణాంతర, మతాంతర వివాహాలను ప్రోత్సహించారు. బాలికల కోసం నిజామాబాద్ జిల్లా, గాంధారి గ్రామంలో ప్రత్యేక పాఠశాల నిర్మించారు. చైల్డ్ ఎట్ రిస్క్ (సి.ఎ.ఆర్) పేరుతో దొంగలు, తాగు బోతులు, వ్యభిచార వృత్తిలో కూరుకు పోయిన వారి పిల్లల కోసం సంస్కరణ కేంద్రం స్థాపించారు. "గోరా కోడలు కావడం తన జీవితంలో జరిగిన గొప్ప విషయం" అనేవారు హేమలత. అప్పటి వరకు ఇంటి బాధ్యతలు చదువుకి మాత్రమే పరిమితమైన ఆమె బయటి ప్రపంచాన్ని చూసింది లవణంతో కలిసి చేసిన యాత్రల్లోనే. అయితే, అతి తక్కువ కాలంలోనే సంఘసేవికగా మారి పోగలగడం వెనుక ఆమెలో ఉన్న దయా గుణం, స్పందించే హృదయం కారణాలు అంటారు. జాషువా కావ్యాలు అందరికీ అందుబాటులో ఉండాలన్న దృఢసంకల్పంతో వాటన్నిటినీ ముద్రించారు. స్వయంగా పలు ప్రక్రియల్లో రచనలు చేశారు. అహింసా మూర్తులు – అమర గాథలు, నేరస్థుల సంస్కరణం, జీవన ప్రభాతం, జాషువా కలం చెప్పిన కథ, మా నాన్నగారు, జీవన సాగరం, అనుభవ తరంగాలు, నేరస్తుల సంస్కరణ, తాయెత్తు – గమ్మత్తు, మృత్యోర్మా అమృతంగమయ వంటి పలు రచనలు చేసిన ఆమె 'జీవన ప్రభాతం' నవలకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పురస్కారం పొందారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఆత్మగౌరవ పురస్కారం, కర్ణాటక ప్రభుత్వం నుంచి దేశస్నేహి పురస్కారం, అమెరికా నుంచి ఎథీయిస్ట్ ఎచీవ్‌మెంట్ అవార్డు, 2003 సంవత్సరానికి రెడ్ అండ్ వైట్ బ్రేవరి అవార్డు, సావిత్రి పూలే అవార్డు వంటివి ఎన్నో పొందారు. ఆంధ్ర, నాగార్జున విశ్వ విద్యాలయాల సిండికేట్ మెంబరుగా పనిచేశారు. స్టూవర్టుపురం దొంగల పునరావాసం – సంస్కరణ దురాచారంపై హేమలతా లవణం విశేషంగా కృషి చేశారు. 1977 దివిసీమ ఉప్పెనలో బాధితులకు పునరావాస సేవలందించారు. 1979లో ప్రకాశం, నెల్లూరు, 1996 తూర్పుగోదావరి జిల్లా తుపాను విపత్తు సమయంలో సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆమె సంఘ సేవికగా చేసిన కృషికి, రచనలకు తెలుగు విశ్వ విద్యాలయం గౌరవ డాక్టరేట్, తానా ఎచ్చీవ్‌మెంట్, వరల్డ్ ఎచ్చీవ్‌మెంట్ అవార్డులు అందుకున్నారు. మాజీ ముఖ్య మంత్రులు ఎన్టీఆర్, చంద్రబాబు నుంచి తెలుగు ఆత్మగౌరవ అవార్డులు తీసుకున్నారు. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి నుంచి ఉగాది పురస్కారాన్ని, అంబేద్కర్ శతజయంతి సందర్భంగా భీమరత్న అవార్డును పొందిన ఏకైక మహిళ హేమలత. గుఱ్ఱం జాషువా ఫౌండేషన్ స్థాపించి దేశంలో తొమ్మిది మంది కవులకు పురస్కారాలు అంద చేశారు. అండాశయపు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ విజయవాడ లోని నాస్తిక కేంద్రంలో మార్చి 20, 2008 న శాశ్వత నిద్రలోకి జారుకున్నారు హేమలతా లవణం.

## ముస్లింల ఓట్లు అడిగే వారు మతకల్లహాలు నివారించలేకపోయారు

పాట్నా : లాలూ ప్రసాద్ యాదవ్ సారథ్యం లోని ఆర్జేడీ కాంగ్రెస్ మహాఘట్ బంధన్ కూటమిపై బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ' అధికారంలో ఉన్నప్పుడు ముస్లింల ఓట్లు పొందుతారు. కానీ మత కలహాలను నివారించడంలో విఫలం అయ్యారు ' అని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్రమోడీ , రాష్ట్ర గవర్నర్ అరిఫ్ మహ్మద్ ఖాన్ తదితరులు సోమవారం భాగల్‌పూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. 1989లో భాగల్‌పూర్‌లో జరిగిన మతకలహాల్లో దాదాపు వెయ్యిమంది ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో నితీశ్ కుమార్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. '2005లో తమ ప్రభుత్వం అధికారం లోకి వచ్చే వరకు పరిస్థితి ఏమిటి? రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి దారుణంగా ఉంది. ఫలితంగా ప్రజలు రాత్రి పొద్దుపోయే వరకు నిద్రపోయే వారు కాదు. ముస్లింల ఓట్లు అడిగే వారు దీన్ని నిలువరించలేకపోయారు ' అని పేరు చెప్పకుండానే ఆర్జేడీ కాంగ్రెస్ పార్టీల కూటమిపై నితీశ్ కుమార్ విమర్శలు చేశారు. 1990 లో అధికారం లోకి వచ్చిన ఆర్జేడీ ప్రభుత్వం కొనసాగిన 15 ఏళ్ల పాటు భాగల్‌పూర్ నిందితులకు శిక్ష పడలేదన్నారు. తమ ప్రభుత్వం బీహార్‌లో ఏర్పాటైన తరువాతనే రాష్ట్రంలో పరిస్థితులు మారాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ పాలనతో జరిగిన మత కలహాల్లో దోషులపై విచారణ జరిగిందని, వారికి శిక్ష పడిందని చెప్పారు.

# ప్రాచీన శిల్పకళకు ప్రతిరూపం ధర్మపురి శివాలయం

భారత దేశ ప్రాచీన సంస్కృతీ సభ్యతలకు నిలయంగా సనాతన సాంప్రదాయాలకు పుట్టినిల్లుగా, వేదవేదాంగ శాస్త్రాగమ, నృత్య గీత నాట్యాది సకల కళలయందు నిష్ణాతులైన ధార్మిక కార్యాదరణాసక్తులైన ప్రజానీకంతో, మరెచ్చటా కానరానన్ని ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకున్న పలు దేవాలయాల సముదాయం కలిగి, రాష్ట్రంలో సుప్రసిద్ధ ప్రాచీన పవిత్ర గోదావరి తీరస్థ తీర్థంగా, పుణ్య క్షేత్రంగా మిగుల ప్రాచుర్యం పొందింది నాటి అవిభక్త కరీంనగర్, నేటి నూతన జగిత్యాల జిల్లాలోని ధర్మపురి క్షేత్రం. శ్రీలక్ష్మీనరసింహ, శ్రీరామలింగేశ్వరస్వాముల దేవాలయాలు, మసీదూ పక్కపక్కనే కలిగి అనాదిగా వైష్ణవ, శైవ, ముస్లిం మత సామరస్యానికి సాక్షీ భూతంగా నిలిచియుంచీ క్షేత్రరాజం. గంభీర గౌతమీనది తీరాన వెలసి, అలనాటి శిల్పకళా చాతుర్యానికి ప్రతిబింబమై పౌరాణిక ఐతిహాసిక, చారిత్రిక ప్రాధాన్యతను సంతరించుకుని దక్షిణ కాశిగా పేరెన్నిక గనుటకు మూలకారణమైనది ఈ క్షేత్రం లోని శ్రీరామచంద్ర స్థాపిత శ్రీరామలింగేశ్వరాలయం. భృగు మహర్షి త్రిమూర్తులను పరీక్షించిన నేపథ్యంలో, కైలాస మేగిన సందర్భంలో, నిత్యానందంలో మునిగి తేలుతూ, ఆ మహర్షి రాకను గమనింపని పార్వతీ పరమేశ్వరులను గాంచిన భృగు మహర్షి, శివుడు లింగరూపులో ఉంటూ, ఎవరిచేత పూజింపబ దకుండునట్లు శాపమిచ్చెనని పురాణాలు విశదీకరిస్తున్నాయి. తన శాప విముక్తి పరమ శివుడు, మహా విష్ణువును గురించి ఘోర తపస్సు చేయగా రామావతారంలో, ధర్మపురి క్షేత్రంలో స్వయంగా తాను లింగాన్ని ప్రతిష్టించి, పూజించి శాప నిమోచనం కలిగించ గలనని మహా విష్ణువు వరమిచ్చినట్లు స్థానిక పురాణాలు స్పష్ట పరుస్తున్నాయి. రామావతారంలో దశరథుని ఆజ్ఞానుసారం వనవాస దీక్షలో, దండకారణ్యంలో సంచరిస్తూ, ధర్మపురి క్షేత్రానికి ఏతెంచిన శ్రీరాముడు అలనాటికే వెలసి యున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ఈశాన్యాన, సైకత (జసుల) లింగాన్ని ప్రతిష్ఠ చేసినట్లు, శ్రీరామునిచే స్థాపించ బడినందున శ్రీరామలింగేశ్వరుడని నామాండితుడై నట్లు స్థల పురాణం స్పష్టం చేస్తున్నది. ఆరవ శతాబ్దంలో స్థాపించబడి, ఎనిమిదవ శతాబ్దాంతం వరకూ వర్ధిల్లిన చాకుక్య రాజుల ప్రాభవంలో పునర్మించ బడిన రామేశ్వరాలయంలోని గణేశ విగ్రహములు అలనాటి శిల్పకళకు అద్దం పడుతున్నాయి. క్రీ.శ.973 నుండి 1140 వరకు పాలించిన కల్యాం చాళుక్యుల వంశానికి చెందిన విక్రమార్క బిరుదాంకితుడుగు ఆరవ విక్రముని (1076–1126) నాటి శిలాశాసనం ఈ ఆలయంలో ఉంది. ఇందులో ఈ చాళుక్యరాజు పరమేశ్వర, రణ రంగభైరవ, మార్వల భైరవ, ఆయత గంధ వారణ, విక్రమాదిత్య బిరుదులతో ప్రశంసింప బడినాడు. శాలివాహన శకం 1168 పరాభవ నామ సంవత్సర కాలం నాటి కాకతి గణపతి దేవుని శిలాశాసనం రామేశ్వరాలయంలో పూర్వపు చాళుక్య స్థంభం పైనే చెక్కబడి ఉంది. గణపతి దేవుడు ఇచటి రామేశ్వర, చండికల అంగరంగ వైభోగములకు గావించిన కొన్ని దానములు శాసనములలో పేర్కొనబడినవి. చాళుక్య శైలిలో బొజ్జ ఎత్తుగా నుండి, సహజమైన ఏనుగు తలను కలిగి, మానవ రూపంలేని గణపతి విగ్రహం ఆలయ సముదాయంలో నుంది. శివాలయ శిఖర నిర్మాణంలో చాళుక్య శైలి ఉంది. శిఖరం చాపాకృతిని పోలి. కిందనుండి పైకి ఎక్కుపెట్టిన విల్లులా ఉంది. శిఖర సౌందర్యానికి పైన ఆమలకములు వృత్తకారంలో చుట్టూరా కలిగి, ఆంతకుపైన కలశం, తూర్పున శుక నాసం ఉన్నాయి. శుక నాసం చిలుక ముక్కు లాగ ముందుకు పొడుచుకు వచ్చిన గూడు, శిఖర నిర్మాణం ఉత్కళ శైలిలో, లింగరాజ స్వామి ఆలయం (భువనేశ్వర్) దేవాలయ శఖరాకృతిని పోలి ఉంది. ప్రవేశ మంటపం తర్వాత దూరంగా గర్భాలయంలో మొదట ముఖ మంటపం ఉండి. మధ్యన గల రంగ శిల ప్రాచీనంగా నర్తకీమణుల వేదిక, నేడు అది వల్ల బండ.తర్వాత చీకటిగా.నుండే అంత రాళం, అపైన గర్భ గృహం. అందు శ్రీరామచంద్ర స్థాపిత సైకత (జముక) లింగం, ముఖ మంటపము, ప్రవేశ మంటపము, గర్భ గృహములు, ఆలయ ప్రాంగణంలో దాటితే శివుని దర్శనం. అలయ ప్రాంగణంలో మూడు ద్వారాలకు ఆభిముఖంగా నల్లరాతితో నిర్మించిన ఆభరణాలు అధికంగా గల, పీఠంపై ఉబ్బెత్తు హారాలు గలిగి, కాకతీయ ఆల యాలలోవలె శిలాకృతులు, జిలుగు నగిశీలు, మెడలో గంటలు, మువ్వల పట్టి, మెడ పట్టెడలు, గంగడోలు, వంపు తిరిగిన మెడ, వృహణాలతో నందులు ఉన్నాయి. పైకప్పుపై అపురూపాలైన ఏక ముఖ ద్వి దేహ నందులు నాలుగు మూలల ఉండేవి. సాలహార పునర్నిర్మాణ సమయంలో కూల్చి వేయడం జరిగింది. దేవాలయం కప్పుకన్నా ఎ త్తుగా, నిటారుగా 15ఆడుగుల ఎత్తు ఉన్న ధ్వజ స్థంభం (విజయ స్థంభం) ఉంది. శివాలయ ఈశాన్య భాగాన గణపతికి ప్రత్యేక గుడి ఉంది. ఇది కూర్చొని ఉన్న భారీ విగ్రహం. చాళు క్యుల కాలం నాటి విగ్రహానికి కుడి చేతులో గద ఉంది, నాగభంధం కలదు .ఎడమ చేతిలో గండ్రగొడ్డలి వంటి ఆయుధం, ఎడమ కింది చేతిలో మోదకాలు (ఉండ్రాళ్ళు) ఉన్నాయి. చెవులు చేటంత విశాలంగా ఉన్నాయి. రెండు వీర గల్లుల శిల్పాలున్నాయి. పదాతిదళపు వీరుడు శతృవులను చీల్చి చెండాడు తున్న దృశ్యం, ప్రాంగణం బయట నాగిని విగ్రహముంది. పైన నాగుల ఐదు పడగలతో కింద స్త్రీమూర్తి, చివర తోక, లేకుండా ఉంది. ఎనిమిది చేతుల మహిషాసుర మర్ధిని విగ్రహం ఉంది. అలాగే అపురూపాలైన బ్రాహ్మి, మాహేశ్వరి, కౌమారి, వైష్ణవి, వారాహి, ఇంద్రాణి, చాముండ లేదా వరాహ పురాణంలో చెప్పబడిన యోగీశ్వరి ఆదిగా సప్తమాతృకల విగ్రహాలున్నాయి. ఓకే పీఠంపై చతురస్రాకార శిల్పమిది. ఇరు పార్శ్వా లలో గణపతి వీర భద్రుని విగ్రహాలు ఉన్నాయి. ప్రధాన దైవత లింగం కాక, ముఖ మంటపంలో వాయవ్యాన కాశీ విశ్వనాథుడు పేరుతో పూజలందుకునే 4 అడుగుల ఎత్తుగల లింగం ఉంది. దండకారణ్యంలో సంచరిస్తూ, ధర్మపురి గోదావరిలో స్నానమాచరించి, శివ పూజ చేసేందుకు, హనుమంతుని లింగం తెమ్మని కాశీకి పంపగా, ప్రతి ప్రతిష్టించే సమయానికి ఆంజనేయుడు రాని స్థితిలో, సైకత లింగ ప్రతిష్ట గావించారని, ఆలస్యంగా ఏతెంచిన హనుమ సేవలు వ్యర్థం కాకుండా, హనుమల్లింగాన్ని ప్రతిష్ఠచేసి, ఆ లింగాన్ని పూజించాకే, గర్భాలయంలోకి వెళ్ళేలా నియమం శ్రీరాముడు ఏర్పరచారని స్థల పురాణం స్పష్ట పరుస్తున్నది. ఆలయంలో 13వ శతాబ్దం కాలంనాటి చండిక విగ్రహం కలదు. ఈ విగ్రహంలో అమ్మవారు చక్రస్తని, త్రిశూల, ఖడ్గహస్త, మకుట ధారిణి, చతుర్భుజ, శూల ధారిణిగా ఉంది. కాశీ విశ్వనాథుని పక్కన ప్రాచీన పార్వతీదేవి శిల్పం, మహిషాసుర మర్ధిని, షణ్ముఖుడు (కుమార స్వామి), ఉమా మహేశ్వరులు విడివిడిగా నల్ల శిలపై మలచబడి ఉన్నాయి. ఆలయంలో విక్రమాదిత్యుని, గణపతి దేవుని, ప్రధాన ద్వార కడప ముందర, బంకుళ్ళలో, దక్షిణ ప్రవేశ ద్వార స్థంభం, నైరుతి దిశలో ప్రహారీగోడ బాహ్యాది ఆరు శాసనాలున్నాయి. చుట్టూ రథం తిరిగేంత ప్రాంగణం, 10 అడుగుల ప్రహారీ కలిగి ఉన్నదీ ఆలయం. చారిత్రిక నేపథ్యం ప్రకారం, క్రీ.శ.1309లో ఢిల్లీనేలిన అల్లాఉద్దీన్ ఖిల్జీ సేనాని మాలిక్ నాయబ్ కాపూర్, ఇందూరు (నిజామాబాద్ ) మీదుగా ధర్మపురి మార్గంలో కాకతీయుల పైకి దండెత్తి వెళ్ళిన సమయంలో క్షేత్రంలోని రామేశ్వర, నృసింహాలయాలు ధ్వంసం చేయబడినవి. క్రీ.శ.1332–1367 మధ్యకాలంలో తెలంగాణా లోని వెలమ వీరుల సాయంతో, ముస్లింల నుండి దాస్య విముక్తి కలిగించిన ముసునూరి కాపయా మాత్యుని పాలనా కాలంలో, పరమహంస పరి వ్రాజకాచార్య నారాయణాశ్రమ స్వామి ఉభయ దేవాలయాలకు చేయూతనిచ్చి తిరిగి అర్చనాదు లకై కట్టుదిట్టం చేశారు. అబుల్ హసన్ తానాషా(1674–1687) మంత్రియగు మాదోభా నూజీ సూర్యప్రకాశ రావు మజుందార్ (మాదన్న మంత్రి) ఉభయ ఆలయాల అర్చనకు సహకరించారు. నాటినుండి స్థానిక దాతలైన విప్రవరుల, ఆర్యవైశ్యుల, భక్తుల సహకారంతో పూజా నైవేద్యాది విధివిదాన కార్యక్రమాలు నిరాటంకంగా కొనసాగిస్తూ, కొంతకాలం క్రితం దేవాలయం దేవాదాయ శాఖ ఆధీనంలోనికి తీసుకో బడింది. ఫలితంగా లక్ష్మీనరసింహ దేవస్థానంలో అంతర్భాగమైంది. వివిధ ధర్మకర్తల మండలుల కృషితో, దాతల చేయూ తతో నిధులను ప్రోగుచేసుకుని ముఖ్యమంత్రి సర్వశ్రేయో నిధి ద్వారా ప్రత్యేక నిధులు పొంది దేవాలయ పునరుద్ధరణ, సాలహార నిర్మాణం, అమ్మవారు, నంది, కలష, నవగ్రహ విగ్రహ ప్రతిష్టలు పూర్తి చేసుకుని , శృంగేరి శంకరాచార్య బహూకృత ఆదిశంకర, శారదామాత మూర్తులను ఆలయంలో ప్రతిష్టిం చడం జరిగింది. శివరాత్రి, శివ కళ్యాణం, రథోత్సవం, గణపతి నవగ్రహ పూజలు, శంకర జయంతి, శరన్నవరాత్రుల ఉత్సవాలను, నరసింహ స్వామివారల బ్రహ్మోత్సవ వేడుకలలో అంత ర్భాగంగా ఉత్సవాలను ఈ ఆలయంలో ఏడా సాంప్రదాయ రీతిలో ఘనంగా నిర్వహిస్తున్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఈఓ శ్రీనివాస్, సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, అర్చకులు విశ్వనాథం, ప్రవీణ్ కుమార్, సిబ్బంది, ఏర్పాట్లు చేశారు.

## యూఎస్ ఎయిడ్ ఉద్యోగులపై ట్రంప్ వేటు

**మరి కొందరికి నిరవధిక వేతన సెలవు**

వాషింగ్టన్: ట్రంప్ ప్రభుత్వం యూఎస్ ఎయిడ్ సంస్థపై కక్ష కట్టినట్లు కన్పిస్తోంది. ఆ సంస్థ అందిస్తున్న విదేశీ సాయాన్ని ఇప్పటికే నిలిపివేసిన ప్రభుత్వం.. తాజాగా ఉద్యోగులపై వేటు వేసింది. 1,600 మందిని ఇంటికి సాగనంపింది. అమెరికా వెలుపల పనిచేస్తున్న కొందరికి నిరవధిక వేతన సెలవు మంజూరు చేసింది. ఇప్పుడు ఆ కార్యాలయంలో కీలక విధులు నిర్వహిస్తున్న సిబ్బంది మాత్రమే మిగిలారు. 'సిబ్బందిని కుదించాలన్న చర్య కారణంగా మీపై ప్రభావం పడుతుందన్న విషయాన్ని తెలియజేసేందుకు విచారిస్తున్నాము' అంటూ సిబ్బందికి ఈ–మెయిల్స్ పంపారు. ఈ సమాచారాన్ని అందుకున్న వారు 24వ తేదీన ప్రభుత్వ సర్వీసును వదిలేయాల్సి ఉంటుందని అందులో తెలియజేశారు. ప్రస్తుతం యూఎస్ ఎయిడ్‌లో నాయకులు, కీలక విధులు నిర్వహిస్తున్న కొందరు సిబ్బంది మాత్రమే మిగిలారు. 'కొన్ని కీలకమైన బాధ్యతలు నిర్వహిస్తున్న వ్యక్తులు, ముఖ్య నాయకులు, నిర్దిష్ట కార్యక్రమాల కోసం ఉద్దేశించిన వారు మినహా యూఎస్ ఎయిడ్ నేరుగా నియమించుకున్న సిబ్బంది మొత్తం పాలనా సంబంధమైన సెలవులో ఉన్నట్లుగా పరిగణిస్తాం' అని యూఎస్ ఎయిడ్ ఉద్యోగులకు పంపిన నోటీసుల్లో తెలిపారు. నిరవధిక వేతన సెలవు లేదా పాలనా సంబంధమైన సెలవు అంటే ఉద్యోగిని తాత్కాలికంగా విధుల నుండి తప్పించడం అన్న మాట. అయితే వేతనాలు మాత్రం చెల్లిస్తూ ఉంటారు. వ్యయ నియంత్రణ చర్యల్లో భాగంగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ఆయన సన్నిహితుడు ఎలన్ మస్క్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే. వాటిలో తాజా నిర్ణయం కూడా ఒకటి. గత ఆరు దశాబ్దాలుగా యూఎస్ ఎయిడ్ సంస్థ విదేశాలకు అందిస్తున్న సాయానికి వీరిద్దరూ ఇప్పటికే బ్రేక్ వేశారు. గత నెల 20న అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన వెంటనే యూఎస్ ఎయిడ్ విదేశీ సాయంపై ట్రంప్ 90 రోజుల పాటు నిషేధాన్ని విధించారు. ఆకలి, ప్రాణాంతక వ్యాధులతో పోరాడుతున్న పలు పేద దేశాలకు యూఎస్ ఎయిడ్ ఆర్థిక సాయాన్ని అందిస్తోంది.

## ఐదు నెలల తరువాత హిజ్బుల్లా నేత హసన్ నస్రల్లా అంత్యక్రియలు

లెబనాన్: ఇజ్రాయిల్ వైమానిక దాడిలో మరణించిన ఐదు నెలల తరువాత హిజ్బుల్లా నాయకుడు హసన్ నస్రల్లా అంత్యక్రియలు ఆదివారం నిర్వహించారు. లెబనాన్ రాజధాని బీరుట్‌లోని స్పోర్ట్స్ సిటీ స్టేడియంలో జరిగిన ఈ అంత్యక్రియలకు వేలాదిమంది జనం తరలివచ్చారు. ఐదు నెలల క్రితం లెబనాన్‌పై ఇజ్రాయిల్ వైమానిక దళం వందల బాంబులతో జరిపిన దాడిలో హసన్ నస్రల్లా మరణించారు. అంత్యక్రియలకు ముందు నిర్వహించిన అంతిమయాత్రలో భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. శవపేటికపై పువ్వులు, దుస్తులు విసిరి, తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. లెబనాన్‌లో గత 20 ఏళ్లలో జరిగిన అతి పెద్ద అంత్యక్రియలుగా హసన్ నస్రల్లా అంత్యక్రియలను అధికారులు భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బాగర్ ఖలీబాఫ్, విదేశాంగ మంత్రి అబ్బాస్ అరగీలతో పాటు లెబనాన్ పార్లమెంట్ స్పీకర్, ప్రధానమంత్రి ప్రతినిధులు కూడా హాజరయ్యారు. వేలాదిగా సాధారణ ప్రజలు తరలిరావడంతో వారిలో ఎక్కువ మందికి స్టేడియంలో ప్రవేశించడానికి అవకాశం కలగలేదు. స్టేడియం బయట భారీ తెరలను ఏర్పాటు చేశారు. నస్రల్లా అంత్యక్రియలు జరుగుతున్న సమయంలోనూ ఇజ్రాయిల్ వైమానిక దళ విమానాలు తక్కువ ఎత్తులో స్టేడియంపైన ఎగిరాయి. అంత్యక్రియలకు హాజరైన జనం ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హిజ్బుల్లా వ్యవస్థాపకుల్లో హసన్ నస్రల్లా ఒకరు. ఈ గ్రూపునకు దాదాపు 30 ఏళ్లపాటు నాయకత్వం వహించారు. ఇరాన్, యెమెన్, పాలస్తీనా, ఇరాక్ వంటి దేశాల్లోనూ హసన్ నస్రల్లాకు అభిమానులు, మద్దతుదారులు ఉన్నారు.



# విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వని కాలేజీల గుర్తింపును రద్దు చేయాలి : పి.డి.ఎస్.యు

## రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు హన్మకొండ డి.ఐ.ఈ.ఓ.ఆఫీస్ ముందు పి.డి.ఎస్.యు. ధర్నా

హనుమకొండ, (జై భీమ్ న్యూస్)

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులకు విరుద్ధంగా, రకరకాల ఫీజుల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద నుండి అక్రమంగా లక్షలాది రూపాయల ఫీజుల వసూళ్లకు పాల్పడుతూ, పూర్తిస్థాయి ఫీజు చెల్లించట్లేదనే నెపంతో ఇంటర్ విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వకుండా విద్యార్థులను ఆర్థికంగా, మానసికంగా వేధిస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల గుర్తింపును వెంటనే రద్దు చేయాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా "అధిక ఫీజులు, ముందస్తు అడ్మిషన్ల కు పాల్పడుతున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలని" డిమాండ్ చేస్తూ హన్మకొండలోని అశోక సెంటర్ లో గల జిల్లా ఇంటర్ విద్య శాఖ అధికారి(డి.ఐ.ఈ ఓ) ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి, డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ప్రతినిధి బృందంగా డి.ఐ.ఈ.ఓ.ఏ.గోపాల్ కి ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా బి.నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్రంలో శ్రీ చైతన్య ,నారాయణ లాంటి కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఇంటర్ విద్యను పూర్తిగా వ్యాపారమయంగా మార్చి వేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల కంటే 100




రేట్లు అధికంగా ఫీజులు వసూలు చేస్తూ, విద్యార్థులను ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాయని తెలిపారు. కాలేజీ పేరుమీద పర్మిషన్ తీసుకొని, ఎలాంటి పర్మిషన్ లేకుండానే అనేక బ్రాంచీలు ,సెక్షన్లు ఏర్పాటు చేసుకొని విద్యార్థులను దోచుకుంటున్నా అరికట్టడంలో సంబంధిత ఇంటర్ విద్య శాఖ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అధిక ఫీజులు,ముందస్తు అడ్మిషన్లకు పాల్పడుతున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల పై చర్యలు తీసుకోవాలని, ఇంటర్ విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వని కాలేజీల గుర్తింపులను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. జిల్లా నాయకులు వినయ్, వంశీ, అజహార్, రాకేష్, కార్తీక్, రవి,అఖిల్, మణిదీప్, కళ్యాణ్, పృధ్వి, వీరేష్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రి వేళ... ట్రైసిటీ పరిధిలో ట్రాఫిక్ అంక్షలు

## ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ హన్మకొండ,వరంగల్, కాజీపేట ఏరియా ప్రజలకి విజ్ఞప్తి

హనుమకొండ: (జై భీమ్ న్యూస్)

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పూజల నిమిత్తం భక్తులు తమ వాహనాల్లో వేయిస్తంభాల గుడికి వేలాది గా తరలివస్తారు. కానీ ఆలయం దగ్గర పరిసరాలలో ఎలాంటి పార్కింగ్ స్థలాలు లేవు. కావునా భక్తులు సాధ్యమైనంత త్వరగా ఆలయానికి చేరుకుని దర్శనం చేసుకోవాలనే ఉద్దేశ్యం తో ట్రాఫిక్ రాకపోకలను క్రమబద్ధీకరణ చేయడం జరుగుతుంది. ఇందులో భాగంగా ములుగు రోడ్ నుండి వేయిస్తంభాల గుడి వైపు వచ్చే భక్తుల వాహనాలను అలంకార్ జంక్షన్ వరకు మాత్రమే అనుమతిస్తారు. హన్మకొండ చౌరస్తా నుంచి వచ్చే భక్తుల వాహనాలను అమృత జంక్షన్ వరకు మాత్రమే అనుమతిస్తారు. కావున భక్తులు ఇది గమనించి తమ ఏర్పాట్లు చేసుకోవాలని మనవి. అలాగే ములుగు రోడ్డు నుండి వేయిస్తంభాల గుడి వైపు వచ్చే సాధారణ వాహనాలు టూవీలర్స్, ఆటోలు, కార్లు మొదలగు వాహనాలు అలంకార్ సెంటర్, కాపువాడ, బాలంజినేయ స్వామి దేవాలయం మీదుగా ప్రయాణించాలి. మరియు అలంకార్ సెంటర్ నుండి బాలాంజినేయస్వామి దేవాలయం వరకు ( కాపువాడ వైపు)రోడ్ కి రెండు వైపులా ఎటువంటి వాహనాలు పార్కింగ్ చేయరాదు. మరియు రిపేరింగ్ వాహనాలను రోడ్ పై రిపేర్ చేయరాదు. ఈ మార్గంలో ఇతర తోపుడు బండ్లు కూడా అనుమతించబడవు. అలాగే బాలంజినేయ దేవాలయం నుంచి కాపువాడ వైపు ఎటువంటి వాహనాలు అనుమతించబడవు. అలాగే హన్మకొండ చౌరస్తా నుండి వేయిస్తంభాల గుడి వైపు ప్రయాణించే సాధారణ వాహనదారులు, అమృత జంక్షన్ నుండి యాదవనగర్ మీదుగా వెళ్లవలెను. అంతే కాకుండా వేయిస్తంభాల ఆలయ పరిసర ప్రాంతాలలోని మెయిన్ రోడ్డులో వాహనాలను పార్కింగ్ చేయరాదు. ఈ ఆంక్షలు 26-2-2025 ఉదయం 3 గంటల నుండి 27-2-2025 మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగుతాయి. కావున ఈ మార్గంలో ప్రయాణించే వారు ఇతర రోడ్లలో ప్రయాణించి తమ గమ్య స్థానాలకు చేరుకోవాలని ట్రాఫిక్ పోలీసు హన్మకొండ వారి సూచన/విన్నపము.



# బర్డ్ ఫ్లూ వ్యాధి ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ డా సత్య శారద

వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్

జిల్లాలో బర్డ్ ఫ్లూ వ్యాధి లేదని, ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులతో జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే, డిఎఫ్ ఓ అనుజ్ అగర్వాల్ తో కలసి జిల్లాలో బర్డ్ ఫ్లూ వ్యాధిపై వస్తున్న అపోహలు, చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై సమీక్షించారు. వరంగల్ జిల్లాలో 118 పౌల్ట్రీ ఫార్మ్ లలో సుమారు 16 లక్షల కోళ్ళు ఉన్నాయని, వీటిలో ఇంతవరకు బర్డ్ ఫ్లూ లక్షణాలు కనిపించడం లేదని పశుసంవర్ధక శాఖ అధికారులు కలెక్టర్కు వివరించారు. లలో రాపిడ్ రెస్పాన్స్ బృందాలను నేర్పితే ఏర్పాటు చేసి నిరంతరం బర్డ్ ఫ్లూ ప్రబలకుండా పర్యవేక్షిస్తూ ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని అధికారులు కలెక్టర్ వివరించారు. ఇతర రాష్ట్రాల నుండి చుట్టు ప్రక్కల జిల్లాల నుండి కోళ్లు సరఫరా అవుతున్నాయా అని అధికారులను కలెక్టర్ ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంతవరకు ఎటువంటి బర్డ్ ఫ్లూ కేసులు నమోదు కానందున ప్రజలందరూ చికెన్, కోడిగుడ్లను ఉడకబెట్టి నిరభ్యంతరంగా తినవచ్చని, కోళ్ల ఫారం రైతులు బయో సెక్యూరిటి పద్ధతులు పాటించాలని కలెక్టర్ అన్నారు.




అంగన్వాడి కేంద్రాలు పాఠశాలలు సంక్షేమ వసతి గృహాలలో కోడిగుడ్లను బాగా ఉడికించి మాత్రమే పిల్లలకు అందించేలా అధికారులు చర్యలు చేపట్టాల న్నారు. పశుసంవర్ధక శాఖ అధికారులు సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ జిల్లాలో బర్డ్ ఫ్లూ వ్యాప్తి చెందకుండా, ప్రబలకుండా ముందస్తు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. బర్డ్ ఫ్లూ ప్రబలకుండా జిడబ్ల్యుఎంసి, పంచాయతీ, అటవీ, రవాణా శాఖల అధికారులు తగు చర్యలు చేపట్టాలని సూచించారు. జిడబ్ల్యుఎంసి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్లో చికెన్ వ్యర్థాల నిర్వహణ ఏజెన్సీ ద్వారా సక్రమంగా నిర్వహి ంచేలా పర్యవేక్షించడంతో పాటు నగరవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బాలకృష్ణ, జిల్లా పంచా యతీ అధికారి కల్పన, డిఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివ రావు, జిడబ్ల్యుఎంసి, పంచాయతీ, అటవీ, రవాణా పోలీస్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీబీఎంపీ ఎన్నికలను వాయిదా వేయడమే బీజేపీ, కాంగ్రెస్ ఎమ్మెల్యేల ప్రధాన లక్ష్యం

బెంగళూరు జై భీమ్ న్యూస్ :



బెంగళూరులోని బీజేపీ, కాంగ్రెస్ పార్టీల ఎమ్మెల్యేలు బీబీఎంపీ ఎన్నికలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరు. గ్రేటర్ బెంగుళూరు బిల్లు సాకుతో ఒకవైపు కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు మరోవైపు ఈ బిల్లును వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టు కాలయాపన చేయబోతున్నారు, బీజేపీ శాసనసభ్యులు సమీప భవిష్యత్తులో బీబీఎంపి ఎన్నికలు జరగనివ్వరు, బెంగళూరు అభివృద్ధిని ఎవరూ కోరుకోరు అని. ఈరోజు జరిగిన విలేకరుల సమావేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ బెంగళూరు నగర అధ్యక్షుడు డాక్టర్ సతీష్ కుమార్ నేరుగా ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వంలో వెంటనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీకి చెందిన శివరాజ్, అబ్దుల్ వాహిబ్ కోర్టును ఆశ్రయించారు. ఇప్పుడు ఎట్టకేలకు సుప్రీంకోర్టు తీర్పు వెలువరిస్తున్న వేళ.. మూడు రోజుల క్రితం బీజేపీ పార్టీ లాయర్ల కమిటీని నియమించి సుప్రీంకోర్టులో వాదించడం చూస్తుంటే.. అనవసర గందరగోళం సృష్టించి ఎన్నికలను వాయిదా వేయడమే వీరి ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. బెంగుళూరు అనేక సమస్యలతో నిండి ఉంది మరియు దాని పౌరులకు నివాసయోగ్యమైన నగరంగా మిగిలిపోయింది. గత ఐదేళ్లుగా బీబీఎంపీకి ఎన్నికలు నిర్వహించకుండా రెండు పార్టీలు కొత్త బిల్లులను అసెంబ్లీలో ప్రవేశపెట్టి కోర్టుల సమయాన్ని వృథా చేశాయని, రెండు పార్టీల శాసనసభ్యులు తమ సమయాన్ని వృథా చేస్తున్నారని ఆరోపించారు. మూడు పార్టీల ఎమ్మెల్యేల ప్రముఖ నేతల వేల కోట్ల నల్లధనం బినామీ ఆస్తులు బెంగళూరు చుట్టుపక్కల ఉండడంతో గ్రేటర్ బెంగుళూరు చట్టం ద్వారా ఏడు కార్పొరేషన్లుగా విభజిస్తున్నారు. దీనిపై రానున్న రోజుల్లో పార్టీ పోరాటం చేస్తుంది" అని డాక్టర్ సతీష్ హెచ్చరించారు.

## రాష్ట్రంలో పెట్టుబడులకు సానుకూలంగా స్పందించిన క్వీన్స్ ల్యాండ్ ప్రతినిధులు



హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి ఆస్ట్రేలియా క్వీన్స్‌ల్యాండ్ స్టేట్‌కు చెందిన ఉన్నతస్థాయి ప్రతినిధి బృందంతో సమావేశమయ్యారు. తెలంగాణలో ఉన్న సానుకూల వాతావరణం, పెట్టుబడులకు కల్పించిన అనుకూల పరిస్థితుల గురించి వారికి వివరించారు. తెలంగాణలో పరిశ్రమలు, స్పోర్ట్స్ యూనివర్సిటీ, ట్రేడింగ్, ఇతర రంగాల్లో పెట్టుబడులు, అవగాహనా ఒప్పందాల విషయంలో సమావేశంలో చర్చించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు క్వీన్స్ ల్యాండ్ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. ఈ చర్చల్లో క్వీన్స్‌లాండ్ గవర్నర్ డాక్టర్ జెన్నెట్ యంగ్, క్వీన్స్‌ల్యాండ్ ఆర్థిక, వాణిజ్య, ఉపాధి, శిక్షణా శాఖ మంత్రి రోస్లిన్ బేట్స్ తో పాటు ఇతర ప్రముఖులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## శివరాత్రికి ఊళ్ళకి గుళ్ళకి వెళ్ళే వారికి పోలీస్ ఇన్స్పెక్టర్ తుమ్మ గోపి సూచనలు

వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్




మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వరంగల్ పోలీస్ స్టేషన్ మట్టేవాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఊరెళ్లేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మట్టేవాడ ఇన్స్పెక్టర్ తుమ్మ గోపి తెలిపారు. ఇంట్లో విలువైన వస్తువులు, నగదును జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని సూచించారు. ఊరెళ్లే ముందు స్థానికులకు పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలన్నారు. కాలనీలలో గుర్తు తెలియని వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తే డయల్ 100కు సమాచారం అందించాలన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# అంగన్వాడీ కేంద్రాలలో వసతుల కల్పనకు చర్యలు

జిల్లా కలెక్టర్ ప్రావిణ్య




హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పనకు చర్యలు చేపట్టినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా వేలేరు మండలం పీచర గ్రామంలోని మూడు అంగన్వాడీ కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. అంగన్వాడీ కేంద్రాలలోని వసతులు, చిన్నారులు, గర్భిణులు, చిన్నపిల్లల తల్లుల సంఖ్యను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులు, గర్భిణీలు, బాలింతల కోసం తయారుచేసిన భోజనాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. చిన్నారులకు అందించిన స్టడీ మెటీరియల్ ను తనిఖీ చేశారు. చిన్నారులతో కలెక్టర్ సంభాషించారు. అంగన్వాడి కేంద్రాలలో ఏవైనా సమస్యలు ఉన్నాయా అని టీచర్లు, గర్భిణీలు బాలింతలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ జిల్లాలోని 220 అంగన్వాడీ కేంద్రాలలో విద్యుత్, ఫ్యాన్లు, విద్యుత్ దీపాలు, తదితర సౌకర్యాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో చేపట్టిన పనులు తుది దశలో ఉన్నాయని, వాటిని త్వరగా పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా స్థానిక ప్రాథమిక పాఠశాలను కూడా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని అన్నారు. పాఠశాల నిర్వహణకు సంబంధించి పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి జయంతి, అదనపు డిఆర్డిఓ శ్రీనివాసరావు, మండల ప్రత్యేక అధికారి మల్లయ్య, తహసీల్దార్ కోమి, ఎంపీడీవో లక్ష్మీ ప్రసన్న, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ చిత్రపటాన్ని అవమానించిన కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి

బిఎస్పీ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో కార్యదర్శి పై ఫిర్యాదు




హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తిరుమలాయపాలెం మండలంలోని అజ్మీరాతండా గ్రామపంచాయితి కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత,ప్రపంచ మేధావి డా.బిఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని కింద పడేసిన పంచాయితి కార్యదర్శి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బిఎస్పీ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఎంపీడీఓ సిలార్ సాహెబ్, తహసిల్దార్ పివి. రామకృష్ణకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బిఎస్పీ జిల్లా నాయకులు కొమ్ము పూలే,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పగిడిపల్లి బాబు మాట్లాడుతూ అట్టడుగు, అణగారిన ప్రజలను వెలుగులోకి తీసుకుని వచ్చి, పీడిత తాడిత వర్గాల కోసం అంబేద్కర్ ను అవమానించడం హేయమైన చర్యగా అభివర్ణించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే అనేక మంది విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో రిజర్వేషన్ ఫలాలను పొందుతున్నారని గుర్తు చేశారు.ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛా,సమానత్వం,ప్రాథమిక హక్కులను కలిగించిన త్యాగశీలి అంబేద్కర్ చిత్రపటాన్ని ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ క్రింద పడేయడం అమానుషమని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కార్యదర్శిని విధుల నుండి తొలగించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల కార్యదర్శి పై, కార్యదర్శికి వత్తాసు పలుకుతున్న అధికారుల పై ఎస్సి,ఎస్టీ కమీషన్, మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు.

# జర్మనీ ఛాన్సలర్‌గా ఫ్రెడరిక్ మెర్జ్ ?

బెర్లిన్ : జర్మనీ ఛాన్సలర్ ఎన్నికల్లో ఫ్రెడరిక్ మెర్జ్ నేతృత్వంలోని సిడియు-సిఎస్‌యు కన్జర్వేటివ్ కూటమి విజయం సాధించింది. ఈ కూటమికి 28.6శాతం ఓట్లతో 208 స్థానాలు లభించాయి. దీంతో ఫ్రెడరిక్ కొత్త ఛాన్సలర్‌గా ఎన్నికవనున్నారు. ఇక మితవాద కూటమికి చెందిన ఆల్టర్‌నేటివ్ ఫర్ జర్మనీ (ఎఎఫ్‌డి) రెండో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఈ కూటమికి 20.8శాతం ఓట్లతో 152 స్థానాలు లభించాయి. ప్రస్తుత అధ్యక్షులు ఓల్ఫ్ షుల్జు నేతృత్వంలోని సోషల్ డెమెక్రాటిక్ పార్టీ (ఎస్‌డిపి) 120 స్థానాలు గెలుచుకుంది. జర్మనీ పార్లమెంట్ దిగువ సభ అయిన బుండెస్టాగ్‌లో 630 స్థానాలకు ఆదివారం ఎన్నికలు జరిగాయి. యూరప్‌లోనే అతిపెద్దదైన జర్మనీ ఆర్థిక వ్యవస్థ ప్రతిష్టంభనకు గురవుతోందన్న ఆందోళనలు, వలసలకు సంబంధించిన అంశాలు, ఉక్రెయిన్‌లో యుద్ధం వంటివి అనిశ్చితిని కలగజేస్తున్న తరుణంలో కీలకమైన ఈ ఎన్నికలు జరగడంతో ప్రపంచం దృష్టిపై వీటిపై పడింది.

# పిల్లలకు ఉచిత వైద్య శిబిరం



వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్

కాశిబుగ్గ ఎనుమాముల మార్కెట్ రోడ్ లో గల ఇండియన్ డిసిపుల్ మిషన్ లో ఆశ్రయం పొందుతున్న చిన్నారులకు రోటరీ క్లబ్ హనుమకొండ ఆధ్వర్యంలో శ్రీ చక్ర హాస్పిటల్ యాజమాన్యం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరమును గౌరవ వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మలా గీతాంబ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్ కార్యదర్శి యం.సాయికుమార్ ప్రారంభించడం జరిగింది. వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబ మాట్లాడుతూ "బాలల భవిష్యత్ కు బంగారు పునాదులు వేయాలని తెలిపారు. ఆశ్రమంలోని పిల్లలు వివిధ జబ్బులకు గురి అవుతుంటారు. పిల్లలు అనారోగ్య సమస్యలను త్వరగా గుర్తించి, సరియైన పౌష్టిక ఆహారము అందించి, వ్యాధులకు గురికాకుండా యాజమాన్యం చూసుకోవాలని తెలిపారు. ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, ఇటువంటి ఆశ్రమాలను ప్రోత్సహిస్తూ వారికి సహకరించాలని తెలిపారు. పిల్లలు వారి ఆరోగ్య సమస్యలను వైద్యులకు తెలియజేసి, చికిత్సలు చేయించుకోవాలని తెలిపినారు. మంగళవారం ఈ వైద్య శిబిరంలో సుమారు 50 మంది పిల్లలకు ఉచితంగా పరీక్షలు చేసి వివిధ రకాల వ్యాధులకు సంబంధించిన ఔషధాలు అందించడం జరిగినది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం సాయికుమార్, చీఫ్ లీగల్ ఏయిడ్ కౌన్సిల్ రాచర్ల సురేష్, రోటరీ క్లబ్ హనుమకొండ నుండి ప్రెసిడెంట్ ఎస్ ప్రభాకర్ రెడ్డి, కే.ప్రవీణ్ కుమార్, ఏ.విజయ్ కుమార్, జి.నరేష్, బి.రవీందర్ రెడ్డి, జి.రవి కుమార్, జి.నరేష్, శ్రీ చక్ర హాస్పిటల్, శరత్ మాక్స్ విజన్ హాస్పిటల్ నుండి డాక్టర్ వేముల ప్రసాద్, డాక్టర్ దివ్యధాత్రి, డాక్టర్ గోపీనాథ్, ఆశ్రమం నిర్వాహకులు స్వామి దాస్ తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే వేసవి దృష్ట్యా రక్షణ ఏర్పాట్లను పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

రానున్న వేసవి దృష్ట్యా సంబంధిత శాఖల అధికారులు ప్రజలను వడగాలుల నుండి అప్రమత్తం చేయడంతో పాటు ఆయా శాఖల ఆధ్వర్యంలో రక్షణ ఏర్పాట్లను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో రానున్న వేసవి కాలానికి సంబంధించిన యాక్షన్ ప్లాన్ పై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖలు వేసవిలో తీసుకోవాల్సిన చర్యలు, ప్రజలకు కల్పించాల్సిన అవగాహన అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఆరోగ్య ఉప కేంద్రాలలో ఐదు వందల వరకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, గ్రామ పంచాయతీలు, పాఠశాలల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించాలన్నారు. ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రాంతాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీరు, షెడ్ నెట్లను ఏర్పాటు చేయాలన్నారు. పరిశ్రమల వద్ద చలివేంద్రాలని ఏర్పాటు చేయాలని, కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేయాలన్నారు. నగర పరిధిలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని, తగిన ఏర్పాట్లను సిద్ధం చేయాలని మున్సిపల్ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఆరోగ్య సంరక్షణ సూత్రాలను తెలిపే విధంగా విద్యార్థులకు అవగాహన కల్పించాలని విద్యా శాఖ అధికారులకు తెలియజేశారు. వేసవి కాలం దృష్ట్యా ప్రతి పాఠశాల, గురుకులాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ వేసవిలో వడగాలుల దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతామన్నారు. ప్రజలకు వేసవిలో వడదెబ్బకు గురికాకుండా ఆరోగ్య సంరక్షణ సంబంధించిన అంశాలను వైద్య ఆరోగ్య సిబ్బందిచే అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. మండల స్థాయిలో సంబంధిత అధికారులతో సమావేశాలు నిర్వహించి గ్రామాలలో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను చేయనున్నట్లు చెప్పారు. తప్పని పరిస్థితుల్లో ఎండలోకి వెళ్లేటప్పుడు గొడుగు, టోపీ, తలపాగ తప్పక ధరించాలన్నారు. తెల్లని వస్త్రాలను మాత్రమే ధరించాలని, తగినంత నీరు, ద్రవపదార్థాలను తీసుకోవాలని, ఎలాంటి మత్తు పదార్థాలను సేవించకూడదని అన్నారు. వడదెబ్బకు గురైన వారిని ఏమాత్రం ఆలస్యం చేయకుండా సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలన్నారు. ఈ సమావేశం అనంతరం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వడగాలుల నుండి సంరక్షణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రూపొందించిన కరపత్రాలను జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అడిషనల్ డిఆర్డీఓ శ్రీనివాస రావు, అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ విజయ్ కుమార్, వైద్య విధాన పరిషత్ ఆర్ఎంఓ డాక్టర్ బాలకృష్ణ, ఎన్సిడి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అహ్మద్, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, మిషన్ భగీరథ ఈఈ రామాంజనేయులు, మున్సిపల్ ఆరోగ్య అధికారి డాక్టర్ రాజేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎవరు ఈ ప్రసన్న హరికృష్ణ...

ఎందుకింత చర్చ.. వార్తాల్లో వ్యక్తి ఎందుకవుతున్నారు..

హైదరాబాద్(జై భీమ్ న్యూస్)

ఆదిలాబాద్,కరీంనగర్, నిజామాబాద్,మెదక్ పట్టభద్రులు ఎంఎల్సీ ఎన్నికల్ల ప్రధానంగా వినిపిస్తున్న పేరు.. ఈ ప్రసన్న హరికృష్ణ. ఈ పట్టబద్రుల ఎంఎల్సీ ఎన్నికల్లో అతిరథ మహారథులు, కోటేశ్వరులకే ప్రధాన పార్టీలు టికెట్లు కేటాయించాయి. బీఆర్ఎస్? పార్టీ ఈ ఎన్నికకు దూరం ఉంది.. ఒక సాధారణ వ్యక్తి గురించి..ఎంఎల్సీ అభ్యర్థి ఐన ప్రసన్న హరికృష్ణ గురించి ఇంత చర్చ జరగడం ఇదే ప్రథమం అనుకుంట. మొదట నేను కూడా ఈ ప్రసన్న హరికృష్ణ గారి గురించి పెద్దగా పట్టించుకోలేదు..కానీ ఎంఎల్సీ ఎన్నిక దగ్గర పడేకొద్ది.. కాంగ్రెస్? పార్టీ ఆల్ఫోర్స్ నరేందర్? రెడ్డి గారికి టికెట్? కేటాయించాక ఆయన మీద ఉన్న వ్యతిరేఖత బయటపడటంతో బీజేపి ఎంఎల్?సీ అభ్యర్థి అంజిరెడ్డితో పాటు బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ గారి మీద తీవ్ర చర్చ కొనసాగుతుంది.బీజేపికి,ప్రసన్న హరికృష్ణకు పోటీ అని కొందరు, లేదు కాంగ్రెస్? కు హరికృష్ణకు పోటీ అని మరికొందరు ఎక్కడ పడితే అక్కడ చర్చ కొనసాగిస్తున్నారు. ప్రసన్న హరికృష్ణ స్వంతంత్రగా బరిలో ఉంటే ఇంకా బాగేండేంది.లేకపోతే బీఆర్ఎస్? పార్టీ ఐన ప్రసన్న హరికృష్ణ ను క్యాచ్ చేసి..బరిలో నిలిపితే బీఆర్ఎస్? కు కూడా ఈ ఏమ్మెల్సీ ఎన్నికల్లో బాగుండేది. కాంగ్రెస్? పార్టీ ప్రసన్న హరికృష్ణకు టికెట్? కేటాయించిన ఫలితాలు వేరేలా ఉండేవి..నరేందర్? రెడ్డి గారికి ఎందుకు టికెట్? ఇచ్చారు అని ఇక్కడ అనడం లేదు కానీ.. క్షేత్ర స్థాయిలో మంచి పరిస్థితి లేదు అని మాత్రం చెప్పగలను. గతంలో లాగా పట్టభద్రులు పైసలకో..డబ్బుకో ఓట్లు వేసే పరిస్థితి ఈ సారి లేదు..అన్ని తీసుకునుడు తీసుకునుడే.. తమకు నచ్చిన అభ్యర్థికి,తమ సమస్యలు గళమెత్తే వారికే ఓట్లు వేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. నాకున్న పరిచయాలతో ఈ నాలుగు జిల్లాల్లో పలువురికి ఫోన్? చేసి మాట్లాడాను.నేరుగా పలువురు మాట్లడుకుంటున్న చర్చల్లో కూడా కేవలం బీజేపి అంజిరెడ్డి గురించి,ప్రసన్న హరికృష్ణ గురించే ఎక్కువగా టాపీక్ నడుస్తుంది. ఏది ఏమైన ప్రసన్న హరికృష్ణ ఎంఎల్?సీ ఎన్నికల్లో గెలిస్తే ఒక సంచలన తీర్పును కరీంనగర్?,ఆదిలాబాద్, నిజామాబాద్,మెదక్ పట్టభద్రులు ఇచ్చినట్లు అవుతుంది. ముఖ్యంగా ఈ ఎన్నికల్లో పార్టీ గుర్తులు లేవు కాబట్టి..ప్రసన్న హరికృష్ణ కు కలిసివచ్చే అవకాశాలు ఉన్నాయి.అటు ఇటు ఐతే.బీజేపి బలపరిచిన అభ్యర్థి అంజిరెడ్డి బయటపడే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తుంది.

# రష్యా బలగాలు వైదొలగాలని కోరుతూ ఐరాసలో ఉక్రెయిన్ తీర్మానం

తమ భూభాగం నుంచి రష్యా బలగాలు తక్షణమే వైదొలగాలని కోరుతూ ఉక్రెయిన్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ అమోదించింది. ఈ తీర్మానంపై సోమవారం రాత్రి ఓటింగ్ జరిగింది. మరోవైపు, ఉక్రెయిన్ సమస్యను త్వరగా పరిష్కరించే ఉద్దేశంతో రష్యాతో అకస్మాత్తుగా ట్రంప్ చర్చలు జరపడంతో అమెరికా, ఉక్రెయిన్‌ల మధ్య విభేదాలు, ఉద్రిక్తతలు తలెత్తాయి. మాస్కోతో సంబంధాలపై ట్రంప్ ప్రభుత్వ అసాధారణ రీతిలో వైఖరిని మార్చుకోవడంతో యూరప్ కూటమితో కూడా అమెరికాక సంబంధాలు ఇబ్బందుల్లో పడ్డాయి. గత వారంలో జరిగిన ప్రాథమిక చర్చల్లో తమను, ఉక్రెయిన్‌ను బహిష్కరించారంటూ యురోపియన్ నేతలు ఆగ్రహంగా ఉన్నారు.

# జర్నలిస్టుల దాడుల నివారణ కమిటీ పునరుద్ధరణకి సహకరిస్తా - కలెక్టర్ దివాకర

టీఎస్ జేయు ఆధ్వర్యంలో జర్నలిస్టులకు 5 లక్షల ప్రమాద బీమా పత్రాలు అందజేత

ములుగు జిల్లా జై భీమ్ న్యూస్

జర్నలిస్టులపై దాడుల నివారణ కు సంబంధించిన కమిటీని త్వరలో పునరుద్ధరిస్తానని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో యూనియన్ అంద చేస్తున్న ఉచిత ప్రమాద బీమా పత్రాలను ములుగు జిల్లా సభ్యులకు మంగళవారం కలెక్టర్ కి అందచేశారు. ఈ సందర్బంగా ములుగు జిల్లా కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ నీ కలిసి జర్నలిస్టుల దాడుల నివారణ కమిటీనీ పునరుద్ధరించాలని వినతి పత్రాన్ని అందజేసారు.ఈ సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మరియు విధి నిర్వహణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతుంటారు ఆ సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా కల్పించడం పట్ల తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ నాయకులను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. టీ.ఎస్.జే.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులకు గల సమస్యలను, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ నీ కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ములుగు జిల్లా అధ్యక్షులు చల్లగురుగుల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి సంగ రంజిత్, గౌరవ అధ్యక్షులు పడమటింటి నగేష్, ఉపాధ్యక్షుడు నగపురి హరినాథ్ గౌడ్,ఆర్గనైజింగ్ సెక్రటరీ కంచర్ల రాజు, ఈసీ మెంబర్ అనిల్ కుమార్, సంపంగి సాంబరాజు, గంద్రత్ విజయకుమార్, పెండెం భిక్షపతి, చల్లూరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# మత్తు పదార్థాల నివారణపై యువతకి అవగాహన సదస్సు




**వరంగల్ జై భీమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధి హాసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో సబ్ ఇన్ స్పెక్టర్ వెంకన్న, పాఠశాల ప్రదానోపాధ్యాయులు సంపత్ లచే యువత మత్తు పదార్థాల ద్వారా విద్యార్థినీ, విద్యార్థులు భవిష్యత్తును నాశనం చేసుకుంటుందని, విద్యార్థి దశ నుండే మంచిగా చదువుకొని తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా, ఉపాధ్యాయులు చెప్పిన విధంగా ఉంటూ అందరితో కలిసి వుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మేధావుల మద్దతు ఎటువైపు

మొదటి పేజీ తరువాయి

ఇవ్వకుండా మేధావితనాన్ని ప్రదర్శించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వాలతో న్యాయబద్ధంగా పోరాటం చేస్తూ ప్రభుత్వ విద్యను కాపాడాల్సిన నాయకులకు ఉపాధ్యాయుల మద్దతు మెండుగా ఉండాలన్నారు. విద్యా వ్యవస్థను ప్రైవేట్ వ్యాపారానికి వాడుకునే వాళ్లకు ఏమాత్రం అవకాశం ఇయ్యొద్దని మెదక్ నిజామాబాద్ అదిలాబాద్ కరీంనగర్ నియోజకవర్గాలలో కొనసాగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీలో నిలిచిన ఉత్తమ వ్యక్తిని మిల్సీగా ఎన్నుకొని ప్రభుత్వానికి మేధావులకు అనుసంధానకర్తగా నడుచుకునే నాయకునిపై గ్రాడ్యుయేట్స్ తమ తమ శక్తియుక్తుల్ని ప్రదర్శించాలన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యకు ఎక్కడ లేని ఆదరణ కల్పించబడుతూ ప్రభుత్వ విద్య బలోపేతం చేయబడుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఉన్నత విద్యలో విశ్వవిద్యాలయాలకు తక్షణమే వీసీలను నియమించి ఇప్పటికే ఉన్నత విద్యా మండలి సమావేశంలో సుమారుగా ఐదు సార్లు సమీక్ష సమావేశాలు నిర్వహించారన్నారు. భారతదేశంలో అత్యంత విలువైన స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ ఏ రాష్ట్రంలో లేనప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారి ప్రవేశపెట్టి ఘన చరిత్రకు కారకులయ్యారన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో (కొత్తగూడెం మైనింగ్) ఇంజనీరింగ్ కళాశాలను సాంకేతిక యూనివర్సిటీ కళాశాలగా ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం తరపున హామీ లభించడం తాడ్వాయి ఏటూర్ నాగారం చీరల వాజేడు ఖమ్మం మణుగూరు కొత్తగూడెం ఇతరత్రా ఏజెన్సీ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు సాంకేతిక విద్యను అందిస్తూ నైపుణ్యవంతులను చేయాలని ప్రభుత్వం యోచించడం అభినందనీయం అన్నారు. ఇప్పటికే పాఠశాలలో 40 శాతం డైట్ చార్జీలను పెంచి విద్యార్థులకు ప్రభుత్వం న్యాయం చేసిందన్నారు. ప్రైవేట్ విద్యను దీటుగా ఎదుర్కొనే విధంగా ప్రభుత్వ విద్యను తయారు చేయాలని యోచిస్తున్న ప్రభుత్వ ఆలోచనలు అభినందించాలన్నారు. 204 గురుకులాల భవన నిర్మాణాలకు ప్రభుత్వం ముందుకు రావడం విద్యార్థులకు విద్యాపరంగా మేలు చేస్తాయన్నారు. ప్రభుత్వలేవైనా ప్రభుత్వ విద్యను రక్షించడంలో చిత్తశుద్ధిని కనపరచాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రం విద్యాపరంగా ఎంతో వెనుకబడిపోయిందని దానిని పునర్నిర్మించుకునే క్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్య మండలి సంస్థ ప్రతిష్టాత్మకమైన ప్రణాళికలను అమలుపరుస్తుందన్నారు. ప్రస్తుతం జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్లో పాల్గొంటున్న అభ్యర్థులు గెలుపోటములను పక్కన పెడితే విద్యాపరంగా టీచర్ల హక్కుల పరంగా చేయబోతున్న ఉపయోగాలను కరపత్రాలకే పరిమితం చేస్తారా గెలిచాక ప్రభుత్వంతో పోట్లాడి ప్రచార కరపత్రాల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తారా చూడాలన్నారు. ఎన్నికల అనగానే ప్రజాపక్షం ప్రతిపక్షం అనే భేదం లేకుండా మొన్నటిదాకా పదవుల్లో కొనసాగినోళ్లు నేడు మళ్ళీ పార్టీలు మారుతూ రాజకీయరంగులను పూసుకొని ఇటు టీచర్ ఎమ్మెల్సీ అటు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ సత్తా చాటుకోవాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారన్నారు. ప్రభుత్వ విద్యకు మేలు చేయాలని ఉద్దేశం కలిగినోల్లను క్రమశిక్షణతో కూడిన జీవనశైలిగలిగిన నాయకున్ని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్నుకొని ప్రభుత్వ విద్యకు సహకారం అందించే విధంగా తోడ్పాటును అందించాలని టీచర్స్ గ్రాడ్యుయేట్ ఓటర్స్ కి సూచించారు. ఆయా పార్టీలు ఇప్పటికే టికెట్ల విషయంలో అనేక సొమ్మును దండుకున్నారని బహిరంగంగా ప్రచారాలు సాగుతుండగా మేధావి ఓటర్లు డబ్బులకు ఆశపడకుండా నిజాయితీ కలిగిన ఓటు హక్కును వినియోగించుకొని సమాజానికి ఆదర్శవంతమైన సందేశాన్ని ఇవ్వాలన్నారు. టీచర్ల బదిలీలలో అనేక గోసబడ్డప్పుడు పట్టించుకున్న నాధుడు లేడని ప్రత్యక్షంగా గుర్తుచేశారు. ప్రైవేట్ విద్యా వ్యాపారస్తులను ఏమాత్రం సహించేది లేదంటూ ప్రభుత్వపరంగా ప్రభుత్వ విద్యాపరంగా అభివృద్ధిని చేస్తామని మనస్ఫూర్తిగా హామీ ఇచ్చి క్రమశిక్షణ ప్రదర్శించినోల్లను మాత్రమే గెలిపించాలని సూచించారు.

## బీహార్లో టెంపో, ట్రక్ ఢీకొని ఏడుగురు మృతి

పాట్నా: బీహార్లోని పాట్నా జిల్లాలో ఓ టెంపో ట్రక్ను ఢీకొనడంతో టెంపోలో ప్రయాణిస్తున్న ఏడుగురు మృతి చెందారని పోలీసులు సోమవారం తెలిపారు. మసౌరి ప్రాంతంలోని నూరా వంతెన వద్ద ఆదివారం రాత్రి ఈ ప్రమాదం జరిగినట్లు వారు వివరించారు. రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడంపై బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ బాధను వ్యక్తం చేశారు. 'వారి కుటుంబాలకు హృదయపూర్వ సంతాపం తెలియజేసుకుంటున్నాను' అని తెలిపినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం తన ప్రకటనలో పేర్కొంది. 'వాహనాలు ఢీకొన్న సమాచారం అందగానే పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారని, ఆదివారం రాత్రి 9.30 గంటలకు ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. ఏడుగురు అక్కడికక్కడే చనిపోయారు' అని మసౌరి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ పిటిఐ వార్తా సంస్థకు తెలిపారు. చనిపోయిన వారిని గుర్తిస్తున్నామని, ఇంత వరకు ఎవరినీ అరెస్టు చేయలేదని, దర్యాప్తు కొనసాగుతోందని కూడా ఆయన తెలిపారు.

# ఐపీఈతో కిట్స్ వరంగల్ కు మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హైదరాబాద్లోని భారత కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక సంస్థ ఐపీఈతో కిట్స్ వరంగల్ కు మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం(ఎం.ఓ.యూ) ఈ ఒప్పందం నూతన పరిశోధనలకు, మేనేజ్మెంట్, వ్యవస్థాపకత, నిర్మాణ సామర్థ్య నైపుణ్యాన్ని ప్రోత్సహించే సాంకేతిక విద్య వంటి పలు సేవల అభివృద్ధికి తోడ్పడుతుందని హైదరాబాద్లోని ఐపీఈ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్. శ్రీనివాస మూర్తి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి సంయుక్తంగా ప్రకటించారు. కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, వరంగల్(కిట్స్ డబ్ల్యు) ఎంబిఎ విభాగం వారు హైదరాబాద్లోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ప్రైజ్ (ఐపిఇ)తో ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయూ)పై సంతకం చేసిందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు. ఐపిఈ అనేది భారతదేశంలోని విద్యా మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వ సంస్థల ప్రతిష్టాత్మక సంస్థ. ఈ చౌరవ విలువైన నిర్వహణ, సాంకేతిక నైపుణ్యాలతో విద్యార్థులను సన్నద్ధం చేయడం ద్వారా వారి ఉపాధి సామర్థ్యాన్ని పెంచుతుందని, వారు యువ వర్ధమాన ఇంజనీర్ల ప్రయోజనం కోసం అతిథి ఉపన్యాసాలు, విద్యార్థుల ప్రాజెక్ట్లు, ఆవిష్కరణలను రూపొందిస్తుంది అని కూడా ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ అవగాహన ఒప్పందం విద్యార్థుల ఇంటర్న్షిప్లు, ఫ్యాకల్టీ నిపుణుల చర్చ, పరిశోధన సహకారం, ఫ్యాకల్టీ అభివృద్ధి



కార్యక్రమాలు, ఫ్యాకల్టీ మార్పిడి కార్యక్రమాలు, శిక్షణ, నియామకాలపై దృష్టి సారిస్తుందని హైదరాబాద్లోని ఐపీఈ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్. శ్రీనివాస మూర్తి తెలిపారు. ఇది అధిక ప్యాకేజీ ఉపాధి కోసం విద్యార్థి సంఘంలో ఆవిష్కరణ, వ్యవస్థాపకత, సామర్థ్య నిర్మాణాన్ని ప్రోత్సహిస్తుంది అని తెలిపారు. ఈ వేడుక విజయాన్ని హైదరాబాద్ ఐపీఈ నుండి ఐపీఈ, డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్. శ్రీనివాస మూర్తి, ప్రోగ్రామ్ హెడ్ ప్రొఫెసర్ వై. రామకృష్ణ, ప్రొఫెసర్ బి. నరేష్, ఇండస్ట్రీ ఇన్స్టిట్యూట్ ఇంటరాక్షన్ సెల్ (ఐ3సి), ఇంటర్న్షిప్లు, ఎంఓయూల ఇన్ఛార్జ్ ప్రొఫెసర్ డాక్టర్ జి. రఘోత్తమ్ రెడ్డి ఎంబీఏ విభాగాధిపతి ప్రొఫెసర్ పి సురేందర్, కిట్స్ వరంగల్ ఐ3సి ఫ్యాకల్టీ ఇన్ఛార్జ్ డాక్టర్ సునీల్ కుమార్లు అవగాహన ఒప్పందాన్ని సంయుక్తంగా మార్చుకున్నారు. ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎంపి, కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి. నారాయణ రెడ్డి అదనపు కార్యదర్శి, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ హైదరాబాద్లోని కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక సంస్థ ఐపీఈ వారితో ఎంఓయూ కుదుర్చుకున్నందుకు గాను ప్రిన్సిపాల్ ని, కిట్స్ వరంగల్ ఐ3సి అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ అకాడమిక్ అఫైర్స్ ప్రొఫెసర్ కె. వేణుమాధవ్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. కోమల్ రెడ్డి, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ అండ్ పిఆర్ఓ డాక్టర్ డి. ప్రభాకరాచారి, డీన్లు, అన్ని హెడ్లు, ఎంబిఎ ఫ్యాకల్టీ డాక్టర్ జి రత్నాకర్, సారక్, డాక్టర్ సునీతా చక్రవర్తి, డాక్టర్ సునీతా చక్రవర్తి, డా. జైపాల్ పాల్గొన్నారు.

# శివయ్యా...కండ్లు మూసుకొని పడుకో..!

**గోమాత గోస పడుతుంటే కనపడుతలేదా...**
**మూగ జీవాల రోదన...ఇది ఎవరి పాపం**
**రక్షణ లేక రాలిపోతున్న గోవులు**
**ఆలయ ప్రాంగణంలో గోశాల పేరుతో దందా చేస్తున్న డివిఆర్ శర్మ..**
**తిండిలేక పదుల సంఖ్యలో మృత్యువాత...**
**రహస్యంగా ఇన్సూరెన్స్ క్లైమ్ డబ్బులు కాజేస్తున్నట్లు ప్రచారం..!?**
**ఆర్యవైశ్య సత్రం వెనుక పాడు బడిన బావిలో పదుల సంఖ్యలో గోవుల కళేబరాలు**
**బావి పొదల్లోంచి వచ్చిన దుర్వాసన..**
**మహ శివరాత్రి పర్వదినం వేళ ఇదేమీ దారుణం**

**పాలకుర్తి(జై భీమ్ న్యూస్)**

జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో దారుణం చోటుచేసుకుంది. పాలకుర్తి పట్టణంలో శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం ఆర్యవైశ్య సత్రం వెనుక పాడు బడిన బావిలో గోశాలలోని గోవులు మృత్యువాతపడటం కలకలం రేపుతోంది. మంగళవారం ఆ ప్రాంతంలో పొదల్లో నుంచి దుర్వాసన వచ్చింది. ఏంటా అని చూడగా పదుల సంఖ్యలో గోవుల కళేబారాలను కనిపించడంతో అక్కడి స్థానికులు షాక్ అయ్యారు. అయితే ఈ విచారణలో తెలిసిందేమిటంటే.. సోమన్న సన్నిధి పరిసరాల్లో గుట్టపై ప్రధాన అర్చకుడిగా పని చేస్తున్న దేవగిరి రమేష్ శర్మ ప్రైవేట్ గా గోశాల నిర్వహిస్తున్నాడు. ఇటీవల కళేబరాలకు తరలిస్తున్న సుమారు 250 కి పైగా గోవులను పట్టుకున్న పోలీసులు గోవులను కాపాడేందుకు డివిఆర్ శర్మ గోశాలకు అప్పగించిన విషయం తెలిసిందే...! అయితే గోవులకు సరైన రక్షణ,తినడానికి గడ్డి మోత లేక డొక్కలు ఎండి ఆకలితో అలమటించి పదుల సంఖ్యలో గోవులు మృతి చెందినట్లు స్థానికులు చెబుతున్నారు. హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఇన్సూరెన్సు కంపెనీతో ఒప్పందాలు కుదుర్చుకుని గోవులకు ఇన్సూరెన్సు చేయించి చనిపోయిన తర్వాత ఒకటి, రెండు రోజులు ఉంచి క్లైమ్ చేయించుకుని పెద్ద మొత్తంలో డబ్బులు కాజేస్తున్నారని స్థానికుల నుండి బలమైన ఆరోపణలు లేకపోలేదు. కేవలం గోశాల పేరుతో దందా నిర్వహిస్తూ గోవులకు రక్షణ కల్పించకుండా క్లైమ్ డబ్బుల కోసమే ఉద్దేశపూర్వకంగానే తిండి పెట్టకుండా చంపుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటిని రహస్యంగా ఆర్యవైశ్య సత్రం వెనుక ఉన్న పాడు బడిన బావితో పాటు చెరువులో జెసిబి సహాయంతో పెద్ద పెద్ద గుంతలు తీసి పూడ్చి పెడుతున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఇదిలా ఉండగా మహ శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ గోవుల కళేబరాలతో వచ్చే దుర్వాసన సమస్యలు చోటు చేసుకోవడం కలకలం రేపుతోంది. అర్చక జేఏసీ ముసుగులో గోవులను గోస పెడుతున్న బాధ్యుడైన డివిఆర్ శర్మ పై చర్యలు తీసుకోవాలని గోసంరక్షణ కార్యకర్తలు,స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# మాదిగ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

**మాదిగ అమరవీరుల సంస్మరణ సభలో అమరవీరుల చిత్రపటాలకు శ్రద్ధాంజలి ఘటించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ.**
**మంత్రి దామోదర్ రాజనర్సింహ స్వయంగా మాదిగ అమరవీరుల కుటుంబ సభ్యుల కాళ్లు కడిగి ఘనంగా సన్మానించారు.**
**ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అమరులైన 6గురు అమరవీరుల కుటుంబ సభ్యులకు ఒక్కో కుటుంబానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ.**
**అమరవీరుల కుటుంబ సభ్యులతో ఆత్మీయ పలకరింపు .**
**మాదిగ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం.**
**సుప్రీంకోర్టు తీర్పును ఇచ్చినా గంట వ్యవధిలోనే రాష్ట్ర శాసనసభ వేదికగా ప్రకటన చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి గారిది.**
**ఎస్సీ వర్గీకరణ అమలు లో రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కొత్త చరిత్ర రాయబోతున్నాం.**
**మాదిగ అమరవీరుల సంస్మరణ సభలో దామోదర్ రాజనర్సింహ వెల్లడి.**

**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**

హైదరాబాద్లోని టూరిజం ప్లాజాలో జరిగిన మాదిగ అమరవీరుల సంస్మరణ సభలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంస్మరణ సభలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన శాసనసభ్యులు కాలె యాదయ్య, వేముల వీరేశం, తోట లక్ష్మీకాంతారావు,మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు,డాక్టర్. చంద్రశేఖర్,ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్,మాజీ ఎంపీ పసునూరి దయాకర్,టీపీసీసీ జనరల్ సెక్రటరీ కొండేటి మల్లయ్య,ప్రొఫెసర్ మల్లేశం,మాదిగ, మాదిగ అనుబంధ సంఘాల ఐక్యవేదిక చైర్మన్ మేడి పాపయ్య మాదిగ,చింత స్వామి మాదిగలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. ఎస్సీ కులాలో అసమానతల వల్లే ఆందోళనలు మొదలయ్యాయన్నారు. హక్కుల సాధన కోసం సుదీర్ఘ పోరాటం జరిగిందన్నారు. ఈ పోరాటంలో అసువులు బాసిన అమరులకు ఈరోజు నివాళులు అర్పించుకున్నామని వెల్లడించారు. జాతి ప్రయోజనాల కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరుల కుటుంబాలకు, మాదిగలు జీవితాంతం రుణపడి ఉంటారన్నారు. ఎన్ని తరాలైనా అమరుల రుణం తీర్చుకోలేనిదని మంత్రి దామోదర్ రాజనర్సింహ కొనియాడారు. ఈ సందర్భంగా మాదిగ అమరవీరుల చిత్రపటాలకు పుష్పాభిషేకం చేశారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ శ్రద్ధాంజలి ఘటించి 1నిమిషం మౌనం పాటించారు. అనంతరం మంత్రి దామోదర్ రాజనర్సింహ స్వయంగా మాదిగ అమరవీరుల కుటుంబ సభ్యుల కాళ్లు కడిగి.. ఘనంగా సన్మానించారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సాయం చెక్కులను మంత్రి దామోదర రాజనర్సింహ ఇతర శాసనసభ్యులతో కలిసి అందజేశారు.

హక్కుల కోసం జరిగే పోరాటాలకు రాజకీయ రంగు పూయకూడదన్నారు. మానవత్వంతో నిర్ణయాలు తీసుకోవాలన్నారు. వర్గీకరణ విషయంలో అదే జరిగిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన గంటలోపలే వర్గీకరణకు అనుకూలంగా అసెంబ్లీలో ప్రకటన చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి గారికి దక్కిందన్నారు. మాదిగల పట్ల వారి నిబద్ధత,పేదల హక్కుల పట్ల చిత్తశుద్ధి కలిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ప్రశంసించారు మంత్రి దామోదర్ రాజనర్సింహ. సుప్రీంకోర్టు తీర్పునకు అనుకూలంగా,వెనుకబడిన వర్గాలకు న్యాయం చేసేలా అన్ని విధాల అధ్యయనం చేసిన తర్వాత ఏక సభ్య కమిషన్ నివేదిక ఇచ్చిందన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ. నివేదికలో వంకలు పెట్టడానికేం లేదన్నారు. వర్గీకరణపై అబద్ధాలు, మోసం,రాజకీయం కోసం విమర్శలు చేయొద్దని హితువు పలికారు. తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ పై త్వరలో చట్టం చేస్తామన్నారు. ఆ తర్వాత పెద్ద సంఖ్యలో ఉద్యోగాల భర్తీ చేపడుతామని మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు. ఎస్సీ వర్గీకరణ అమలు లో రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కొత్త చరిత్ర



రాయబోతున్నామన్నారు. మీకు ఎక్కడ అవసరమున్నా,ఏ ఆపదున్నా ఆదుకునే బాధ్యత మా ప్రభుత్వానిదని భరోసా కల్పించారు మంత్రి దామోదర్ రాజనర్సింహ. ఈ సంస్మరణ సభలో మాదిగ, మాదిగ అనుబంధ కులాల ఐక్యవేదిక ముఖ్య నాయకులు ముంజగల విజయకుమార్, మేరీ మాదిగ,సంగీతపు రాజలింగం, మేడి రమణ,దేవుని సతీష్ మాదిగ, గంధం రాములు, ప్రజా గాయకులు ఏపూరి సోమన్న, బుల్లెట్ రాజు హెచ్ఆర్ మోహన్, మాదిగ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

సమస్యలపై సమరంగా
జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# అకుట్ ఎన్నికల్లో అక్రమార్కులకు చోటులేదు

**ఆచార్య మల్లికార్జున్ రెడ్డి అత్యంత ప్రతిభావంతుడు.**
**గతంలో రిజిస్ట్రార్ పదవిని తృణప్రాయంగా వదిలేశారు.**
**టీచర్ల పదోన్నతులను కష్టపడితే తెప్పించాడు.**
**2010 బ్యాచ్ ని రిజిస్ట్రార్ రివ్యూ సమావేశంతో కాపాడింది ఆచార్య మల్లికార్జున్ రెడ్డి.**
**హాస్టల్ అవినీతి అక్రమార్కునిపై వేయబడిన కమిటీ చర్యలను ఆపింది ఆచార్య మల్లికార్జున్ రెడ్డి.**
**దోరతనాన్ని ప్రదర్శించి ప్రభుత్వాన్ని మెప్పించి ఆచార్యుల పదవి విరమణ వయోపరిమితి పెంచేలా చేశారు.**
**గత వీసీతో మొదటి సంవత్సర కాలం పాటు గడిపి లబ్ధి పొందినదేవరు**
**10 బ్యాచ్ పై దొంగ రాతలు, తప్పుడు కేసులు, రహస్య మెయిల్స్ ,వాట్సాప్ గ్రూపులలో అవమానాలు చేసిందేవరు.**
**ఆచార్య మల్లారెడ్డిని బోల్తా కొట్టించి దొంగ ప్రమోషన్ పొందింది ఎవరు.**

కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:–

కాకతీయ విశ్వవిద్యాలయంలో అకుట్ ఎన్నికల్లో అత్యంత ఆదరణ కలిగిన ఆచార్యునిగా జియాలజీ విభాగం ఆచార్యులు మల్లికార్జున్ రెడ్డి తన ప్రతిభను చాటుకుంటున్నారు. ఆకుట్ అనే పదానికి సుప్రీంలా వ్యవహరించే మల్లికార్జున్ రెడ్డి వ్యక్తిత్వ హుందాతనానికి చాలామంది గౌరవమిస్తున్నారు. రానున్న మూడు నెలల్లో ఎండాకాలంలో కాకతీయ విశ్వవిద్యాలయంలో నీటి కొరత రాకుండా ముందస్తుగానే వాటర్ ఫాల్స్ ని, వాటర్ కొళాయినులను ఏర్పాటుచేసి వర్షపు నీటిని అదిమిపెట్టి పోగు చేయడం వల్ల సుమారుగా 40 బోర్లకు ఎండాకాలం మొత్తం నీటిని అందించే ప్రక్రియను చేపట్టి విజయవంతం చేసినందున జాతీయ అవార్డును పొందుకున్న సైంటిస్టుగా ఘన చరిత్రకారునిగా విశ్వవిద్యాలయంలో పేర్గడిస్తున్నారు. ప్రతి సమస్యపై పరిపూర్ణమైన అవగాహన కలిగిన ఆచార్య మల్లికార్జున్ రెడ్డి అకుట్ సంఘం లోనే కాకుండా విశ్వవిద్యాలయంలో 576 మంది సన్నకారు ఉద్యోగులకు కమిటీ చైర్మన్గా వ్యవహరించి న్యాయం చేసిన ఆచార్యునిగా చరిత్ర సృష్టించారు. గతంలో రిజిస్ట్రార్ పదవిని తునప్రాయంగా వదిలేసిన ఏకైక ఆచార్యునిగా పెను సవాళ్లను ఎదుర్కొన్నారు. అధికారులచే విశ్వవిద్యాలయానికి మేలు చేయించడంలో ప్రముఖులలోనే ఒకనిగా ఆచార్య మల్లికార్జున్ రెడ్డి మొదటి వరుసలో ఉంటారు. గతంలో హాస్టల్ అధికారి ఐనా ఇస్తారిపై జియాలజీ విభాగ ఆచార్యుడు డేవిడ్ చైర్మన్ గా కమిటీ వేయగా కమిటీ నివేదికను ఆపి ఇస్తారుపై చర్యలు తీసుకోకుండా కాపాడింది కూడా ఆచార్య మల్లికార్జున రెడ్డి యనే సంగతిని వ్యక్తిగతంగా సహాయం పొందిన వాళ్లు మరిచిన విశ్వవిద్యాలయం ఇంకా గుర్తుపెట్టుకుంటుంది. 2010 అధ్యాపకులపై తప్పుడు కేసులు వేయించడం చిల్లర రాజకీయాలకు పాల్పడడం, అసత్య ప్రచారాలను వార్తలుగా రాయడం సన్నిహిత రెండు మూడు పేపర్లలో వార్తలు రాయించడం, విశ్వవిద్యాలయ హాస్టల్లో అవినీతి అక్రమాలకు పాల్పడడం, దొంగతనంగా ఆచార్య పదోన్నతిని పొందుకొనడం వీటన్నిటికీ మించి గతంలో హాస్టల్లో మోటార్ దొంగిలింపుకు పాల్పడడం లాంటివి ఎవరు మరిచిన విశ్వవిద్యాలయ చరిత్ర మర్చిపోదు. ప్రస్తుతం ఆకుట్ ఎన్నికలపై ఆచార్య మల్లికార్జున్ రెడ్డి స్పందిస్తూ తనను అకుట్ అధ్యక్షునిగా గెలిపించి సహకరిస్తే విద్యాలయానికి ఎంతో మేలు చేకూరుస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం వద్ద నుండి రావలసిన విద్యార్థుల ఫీజు బకాయిలను తప్పకుండా తీసుకురావడానికి సహాయపడతానన్నారు. 2010 అధ్యాపకుల సమస్యను దృఢమైన సంకల్పంతో నెరవేర్చి తీరుతానన్నారు. పరిశోధనను అనుకున్న స్థాయికి మించి జరిగించుటకు తోడ్పాటును అందిస్తానన్నారు. చీఫ్ పాలిటిక్స్ తనకు రావని తనకు వచ్చిందల్లా కేవలం విశ్వవిద్యాలయానికి మేలు చేయడమే అన్నారు. మనం చేసే మంచే కలకాలం మనతో నిలుస్తుందని దాన్ని ఎవరూ గుర్తించిన గుర్తించకపోయినా మనస్సాక్షి దానిని ధైర్యపరుస్తుందన్నారు. ప్రస్తుత అకుట్ ఎన్నికలలో అధ్యక్ష పదవి కోసం పోటీపడుతున్న తనతో పాటు తన ప్యానల్ అందర్నీ గెలిపించాలని ఆకుట్ సభ్యులను కోరుతున్నానన్నారు.



## విద్యుత్ శాఖ మాదిగ ఇంజనీర్లు ఉద్యోగుల ఆద్వర్యంలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారికి సన్మానం






హైదరాబాద్(జై భీమ్ న్యూస్)

హైదరాబాద్ లోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్ లో తెలంగాణ విద్యుత్ శాఖ మాదిగ ఇంజనీర్లు మరియు అధికారులు, ఉద్యోగుల అధ్వర్యంలో పద్మశ్రీ పురస్కారం లభించిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ గారికి ఆత్మీయ సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మంద దేవేంద్ర ప్రసాద్ మాదిగ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మందకృష్ణ మాదిగ పాల్గొన్నారు. గౌరవ అతిథులుగా మాజీ ఎంపీ వెంకటేష్ నేత బిసి నేత పృథ్వీరాజ్ యాదవ్,ముస్లిం నేత సయ్యద్ ఇస్మాయిల్ మరియు విద్యుత్ శాఖలోని ఉన్నత స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగంలోనూ DL వినియోగం..

**సత్య నాదెళ్ల వీడియో వైరల్**

వ్యవసాయంపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావం అద్భుతంగా ఉందని మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల అన్నారు. మహారాష్ట్రలోని బారామతిలో ఒక చిన్న పొలం దిగుబడిని పెంచడానికి ఌ× వాడకాన్ని ప్రస్తావిస్తూ ఆయన తన అధికారిక శ హ్యాండిల్ ద్వారా ఓ వీడియోను పంచుకున్నారు. ఇక్కడి చెరకు రైతుల కథను నాదెళ్ల వివరించారు. వారు కరువు, అప్పులు, పంటలను ప్రభావితం చేసే వివిధ వ్యాధులు, ఆత్మహత్యలు వంటి అనేక సవాళ్లను ఎదుర్కొన్నారు. అయితే ఇప్పుడు ఌ× వారి అదృష్టాన్ని మార్చేసింది. రసాయనాలను తక్కువగా ఉపయోగించడం ద్వారా పంట దిగుబడిని పెంచడానికి, నీటి వినియోగాన్ని మెరుగుపరచడానికి ఌ× రైతుకు ఎలా సహాయపడుతుందో ఈ వీడియో వివరిస్తుంది. ఌ× రైతుల అదృష్టాన్ని మార్చిందని ఆయన అన్నారు. ఆయన షేర్ చేసిన వీడియోలో, చిన్న రైతులు ఌ× యొక్క శక్తివంతమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అవలంబించడం ద్వారా పంటల దిగుబడిని ఎలా పెంచుతున్నారో చూడవచ్చు. వ్యవసాయంపై ఌ× ప్రభావాన్ని సత్య నాదెళ్ల అద్భుతంగా అభివర్ణించారు. మహారాష్ట్రలోని బారామతి ప్రాంతంలో రైతులు ఈ సాంకేతికతను ఉపయోగించుకోవడం ద్వారా వారు తమ పంటల దిగుబడిని పెంచుకున్నారని తెలిపారు. డ్రోన్లు, ఉపగ్రహాల నుంచి పొందిన జియోస్పేషియల్ డేటాను ఉపయోగించి, రైతులకు తమ భూమి పరిస్థితి గురించి తెలుసుకోవడం ద్వారా వారికి ఎంతో మేలు జరిగిందన్నారు. ఈ సాంకేతికత రైతుల భాషలో ఉండటం ద్వారా వారి పనులను మరింత సులభతరం చేస్తుందని ఆయన అన్నారు. ఈ క్రమంలో ఏఐ వినియోగం వల్ల పంటలకు రసాయనాల వినియోగాన్ని కూడా తగ్గించుకోవచ్చని సత్య నాదెళ్ల అభిప్రాయపడ్డారు. దీంతోపాటు రైతులు వారి పొలాల గురించి తెలుసుకుని, తక్కువ నీటితో పంటలను పండించుకోవచ్చన్నారు. ఇలా చేయడం ద్వారా వారి పొలాల్లో నీటి ఉత్పత్తిని మెరుగుపరుచుకుని, అధిక దిగుబడిని సాధించవచ్చన్నారు. వ్యవసాయానికి ఏఐ ఎంతో భవిష్యత్తునిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## బంగారం కొనుగోళ్లలో కొత్త ట్రెండ్..

భారతదేశంలో బంగారం కొనుగోలు చేసే విధానం వేగంగా మారుతోంది. ఒకప్పుడు బంగారు ఆభరణాలు కొనడంపై ఎంతో ఆసక్తి చూపేవారు. ఇప్పుడు ప్రజలు గోల్డ్ ఇటిఎఫ్, ఇతర ప్రత్యామ్నాయాలవైపు ఎక్కువ మొగ్గు చూపుతున్నారు. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ తాజా డేటా ప్రకారం, గోల్డ్ ఆభరణాలకు డిమాండ్ తగ్గుతూనే ఉంది. కానీ, బంగారు ఇటిఎఫ్‌లలో పెట్టుబడులు మాత్రం గణనీయంగా పెరుగుతున్నాయని వారు చెప్తున్నారు. భారతదేశంలో బంగారు ఆభరణాలకు డిమాండ్ గత మూడు సంవత్సరాలుగా క్రమంగా తగ్గుతోంది. 2021లో 610 టన్నుల బంగారం కొనుగోలు జరిగింది. ఇది 2022లో 600 టన్నులకు, 2023లో 575 టన్నులకు, ఇప్పుడు 2024లో 563 టన్నులకు పడిపోయిందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. అంటే 2022తో పోలిస్తే రికార్డు స్థాయిలో 7% తగ్గుదలను గమనించవచ్చు. దీనికి అతి పెద్ద కారణం బంగారం ధరలో భారీ పెరుగుదల. 2024లో బంగారం ధర 15% పెరిగింది. దీని వలన సామాన్యులకు నగలు కొనడం అనేది ఖరీదైనదిగా మారింది. అలాగే, మొత్తం ధరలో 10–25% వరకు మేకింగ్ ఛార్జీలు తారెత్తిస్తున్నాయి. ఇవి కూడా జనాలు వీటిపై అనాసక్తి చూపడానికి ప్రధాన కారకంగా మారుతున్నాయి. అదనంగా, కొత్త తరం ఇప్పుడు బంగారాన్ని కుటుంబ వారసత్వ సంపదగా కాకుండా పెట్టుబడి కోణం నుండి మాత్రమే చూడటం ప్రారంభించింది. బంగారు కడ్డీలు, కాయిన్ లకు డిమాండ్ పెద్దగా హెచ్చుతగ్గులకు గురికాలేదు. కానీ బంగారు ఇటిఎఫ్‌లతో పోలిస్తే అవి బలహీనపడుతున్నాయి. 2021లో 186 టన్నుల బంగారు కడ్డీలు, కాయిన్ల కొనుగోలు జరిగింది. ఇది 2022 నాటికి 173 టన్నులకు తగ్గింది. అయితే, 2023లో అది 185 టన్నులకు పెరిగింది. 2024లో అది 239 టన్నులకు చేరుకుంది. అయితే, ఇది స్వల్పకాలిక ధోరణి అని నిపుణులు భావిస్తున్నారు. దీనికి భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు కూడా కారణమవుతున్నాయి. మొత్తానికి బంగారం ధరలు పెరుగుతున్నాయి. దీర్ఘకాలంలో, బంగారు ఆభరణాల కంటే ఇటిఎఫ్ లు ఎక్కువ లాభదాయకమైన ఒప్పందంగా భావిస్తున్నారు. బంగారంతో పోలిస్తే బంగారు ఇటిఎఫ్‌లు కొనడానికి, అమ్మడానికి సులభంగా, సౌకర్యవంతంగా ఉండటం వల్ల కూడా ఈ పెరుగుదల నమోదయ్యి ఉండవచ్చు. దీనిని స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో ఎప్పుడైనా అమ్మవచ్చు. ఇది చాలా ఆకర్షణీయమైన ఎంపికగా మారింది. ముఖ్యంగా యువ పెట్టుబడిదారులకు ఇదొక మంచి ప్రత్యామ్నాయంగా కనపడుతోంది.

## షేర్ మార్కెట్లలో ఆరని ట్రంప్ కుంపటి రూ.4 లక్షల కోట్ల సంపద ఆవిరి



ట్రంప్ టారిఫ్‌ల కుంపటి భారత స్టాక్ మార్కెట్లను మండేలా చేస్తూనే ఉంది. ఎఫ్‌ఐఐలు తరలిపోవడం, ఐటి, టెలికం, లోహ షేర్లలో ఒత్తిడితో సోమవారం సెషన్‌లో బిఎస్‌ఇ సెన్సెక్స్ 856.65 పాయింట్లు లేదా 1.14 శాతం పతనమై 74,454కి దిగజారింది. రోజంతా నష్టాల్లోనే ట్రేడయింది. ఒక దశలో 900 పాయింట్లకు పైగా పడిపోయి 74,387 పాయింట్ల వద్ద ఇంట్రాడే కనిష్ఠ స్థాయిని తాకింది. ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 242.55 పాయింట్లు లేదా 1.06 శాతం నష్టంతో 22,553 వద్ద ముగిసింది. ఇరు సూచీలు 2025లో ఇప్పటి వరకు 5 శాతం పతనమయ్యాయి. వరుస పతనంతో సెన్సెక్స్ ఎనిమిది నెలల కనిష్టానికి పడిపోయింది. ఒక్క పూటలోనే ఇన్వెస్టర్ల సంపద రూ.4.42 లక్షల కోట్లు ఆవిరై.. బిఎస్‌ఇ మార్కెట్ కాపిటలైజేషన్ రూ.422.98 లక్షల కోట్లకు పరిమితమైంది. ”భారత్‌లో ఎన్నికలకు డబ్బులిస్తున్నాం. వారికి అవి అవసరం లేదు. వారు మనల్ని అవకాశంగా తీసుకుంటున్నారు. ప్రపంచంలోనే అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో ఇండియా ఒకటి. మనపై 200శాతం సుంకాలు విధిస్తుంది.” అని మరోమారు ట్రంప్ భారత్‌పై విరుచుకుపడటం ఇన్వెస్టర్లలో మరింత ఆందోళనలను పెంచింది. రష్యా, ఉక్రెయిన్ మధ్య ఆందోళనలు, పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక రాజకీయ అనిశ్చితులు నెలకొనడంతో భారత మార్కెట్లపై ఆ ప్రభావం పడింది. మరోవైపు దేశీయంగా కార్పొరేట్ సంస్థల డిసెంబరు త్రైమాసిక ఫలితాలు బలహీనంగా ఉండటం, జిడిపి వృద్ధిపై ఆందోళనలు మదుపర్ల విశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాయి. గడిచిన శుక్రవారం విదేశీ సంస్థాగత మదుపర్లు రూ.3,449 కోట్లకుపైగా విలువ చేసే షేర్లను విక్రయించారు. ఈ ఫిబ్రవరి నెల మొత్తంలో రూ.23,740 కోట్ల విదేశీ పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారు. బిఎస్‌ఇలో స్మాల్ క్యాప్, మిడ్‌క్యాప్ సూచీలు వరుసగా 1.31 శాతం, 0.78 శాతం చొప్పున నష్టపోయాయి. డాలర్‌తో పోలిస్తే మన దేశ కరెన్సీ రూపాయి విలువ 4 పైసలు కోల్పోయి రూ.86.720 వద్ద ముగిసింది. ఆటో, ఫార్మా, ఎఫ్‌ఎంసిజి రంగాలు మినహా దాదాపు అన్ని రంగాలు ప్రతికూలతను ఎదుర్కొన్నాయి. ముఖ్యంగా ఐటి, టెలికం, లోహ రంగాల సూచీలు 2 శాతం మేర నష్టపోయాయి. నిఫ్టీ సూచీలో విప్రో, హెచ్‌సిఎల్ టెక్, ఇన్ఫోసిస్, టిసిఎస్ సహా టాటా స్టీల్ షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. మరోవైపు మహీంద్రా అండ్ మహీంద్రా, ఐషర్ మోటార్స్, డాక్టర్ రెడ్డీస్, హీరో మోటార్స్, కొటాక్ మహీంద్రా షేర్లు అధికంగా లాభపడిన వాటిలో టాప్‌లో ఉన్నాయి.

## ఎల్ఐసికి రూ.57 కోట్ల జిఎస్‌టి నోటీసు

దేశ ఆర్థిక వ్యవస్థకు ఆయువుపట్టుగా ఉన్న లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి)కు జిఎస్‌టి అధికారులు నోటీసులు జారీ చేశారు. ఆర్థిక సంవత్సరం 2020–21గాను అదనపు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటిసి)కి సంబంధించి రూ.57.2 కోట్ల డిమాండ్ నోటీసును ఇచ్చారు. ఇది ఢిల్లీ అసిస్టెంట్ కమీషనర్ నుండి తమకు అందిందని ఎల్ఐసి సోమవారం రెగ్యూలేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. ఇందులో రూ.31.04 కోట్ల జిఎస్‌టి, రూ.23.13 కోట్ల వడ్డీ, రూ.3.10 కోట్ల చొప్పున జరిమానా చెల్లించాలని ఆదేశాలు అందినట్లు వెల్లడించింది. ఇది తమ ఫైనాన్సియల్, నిర్వహణ, ఇతర కార్యకలాపాలపై ఎలాంటి ప్రభావం చూపబోదని ఎల్ఐసి తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో ఎల్ఐసి కొత్త వ్యాపార ప్రీమియం 21 శాతం వృద్ధితో రూ.43,075 కోట్లకు చేరింది. సంస్థ నికర లాభాలు 17 శాతం పెరిగి రూ.11,056 కోట్లుగా నమోదయ్యాయి. మొత్తం ఆదాయం మాత్రం స్వల్పంగా తగ్గి రూ.2,01,994 కోట్లుగా చోటు చేసుకుంది.

## టెక్ ఇండస్ట్రీలో రెట్టింపు కానున్న నియామకాలు!

ఇండియన్ టెక్ ఇండస్ట్రీ 2024–25 ఆర్థిక సంవత్సరంలో ఉద్యోగుల సంఖ్యను రెట్టింపు చేయనుంది. దాదాపు 1.25 లక్షల కొత్త ఉద్యోగాలు సృష్టించనుంది. గత ఆర్థిక సంవత్సరంలో 60 వేలు మాత్రమే ఉన్న ఉద్యోగాలు ఈ ఏడాది ఏకంగా 1.25 లక్షలకు పెరగనున్నాయి. ఈ మేరకు నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ కంపెనీస్ (నాస్కామ్) తాజాగా విడుదల చేసిన వార్షిక నివేదిక వెల్లడించింది. ప్రస్తుతం ఈ రంగంలో దాదాపు 58 లక్షల మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. అమెరికా, యూరప్‌లోని కీలక మార్కెట్లలో స్థూల ఆర్థిక మందగమనం వల్ల ఏర్పడిన ఒత్తిడి నుండి బయటపడి, ఏడాదిన్నర తర్వాత ఐటీ పరిశ్రమ డిమాండ్‌లో తిరిగి పుంజుకుంది. ఈ తరుణంలో టెక్ ఇండస్ట్రీ మళ్లీ గాడిన పడినట్లు తెలుస్తుంది. అయితే నాస్కామ్ గత ఆర్థిక సంవత్సరంలో దాదాపు 2.50 లక్షల ఉద్యోగ నియామకాలు ఉంటాయని, 2024 ఆర్థిక సంవత్సరంలో టెక్ రంగంలో 54.30 లక్షల మంది ఉద్యోగులు ఉంటారని అంచనా వేసింది. ప్రస్తుతం ఆ సంఖ్యను 56.74 లక్షలకు సవరించింది. 2026 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి ఇండియా టెక్నాలజీ ఇండస్ట్రీ ఆదాయం 300 బిలియన్ల డాలర్లకు చేరుకుంటుందని అంచనా. 2025 ఆర్థిక సంవత్సరానికి భారత్ టెక్ పరిశ్రమ 5.1 శాతం వృద్ధి సాధిస్తుందని నాస్కామ్ అంచనా వేసింది. దీంతో ఈ రంగంలో మొత్తం ఆదాయం 282.6 బిలియన్ డాలర్లకు పైగా పెరిగింది. మెరుగైన ఏఐ టెక్నాలజీ ఇంప్లిమెంటేషన్, ఏజెంటిక్ ఏఐ పెరుగుదల, జీసీసీల్లో పెరుగుతున్న పరిపక్వత పరిశ్రమ గతిశీలతను పునర్నిర్మిస్తున్నాయని నాస్కామ్ చైర్‌పర్సన్ సింధు గంగాధరన్ అన్నారు. కీలకమైన వృద్ధి కేంద్రాలుగా ఉద్భవించిన ఇంజనీరింగ్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు (+జజ), డ్రోవీ వంటి ఉప రంగాలు అంతటా విస్తరిస్తున్నాయి. డిజిటల్ ఇంజనీరింగ్ దీఖీ×, హెల్త్‌కేర్, రిటైల్ వంటి రంగాలలోకి విస్తరిస్తోంది. దాదాపు మూడింట రెండు వంతుల పెద్ద ఒప్పందాలు ఈ మార్పు చుట్టూ కేంద్రీకృతమై ఉన్నట్లు నాస్కామ్ తాజా నివేదిక వెల్లడించింది. 2024లో టెక్ పరిశ్రమలో 1750కి పైగా +జజ లు ఉన్నాయి. ఇది అధిక–విలువ సేవలు, ప్రొడక్ట్ ఇంజనీరింగ్‌పై పెరుగుతున్న ప్రాధాన్యతను ప్రతిబింబిస్తుంది.



# టీమిండియాలో ఆ బ్యాటింగ్ పొజిషనే కీలకం

క్రికెటర్లు తమ తోటి క్రికెటర్ల సామర్థ్యాలపై ఎక్కువగా కామెంట్స్ చేస్తుంటారు. అలాగే మ్యాచ్ గెలుపు, ఓటముల తమదైన విశ్లేషణలు వినిపిస్తారు. మ్యాచ్ గెలవాలంటే అలా చేయాలి ఇలా చేయాలని సలహాలు ఇస్తుంటారు. తాజాగా మాజీ క్రికెటర్ పార్థివ్ పటేల్ ఇలాంటి ఓ అభిప్రాయాన్ని వెల్లడించాడు. ఆయన ప్రకారం, భారత క్రికెట్ జట్టులో క్రికెటర్ శుభ్‌మన్ గిల్ చాలా ముఖ్యమైన పాత్ర పోషించబోతున్నాడు. ముఖ్యంగా ఆస్ట్రేలియాతో జరగబోయే క్రికెట్ మ్యాచ్‌లలో గిల్ మంచి ప్రదర్శన చేస్తే భారత జట్టు గెలవడానికి మంచి అవకాశం ఉంది అని ఆయన అన్నారు. క్రికెట్‌లో 3వ బ్యాట్స్‌మన్ అనేది చాలా కీలకమైన పాత్ర. ముఖ్యంగా ఆస్ట్రేలియా లాంటి ప్రదేశంలో జరిగే మ్యాచ్‌లలో. గతంలో రాహుల్ ద్రవిడ్, చేతేశ్వర్ పుజారా లాంటి క్రికెటర్లు 3వ బ్యాట్స్‌మన్‌గా ఆడి భారత జట్టును గెలిపించారు. అదే విధంగా శుభ్‌మన్ గిల్ కూడా అలాంటి ప్రదర్శన చేయగలడని పార్థివ్ పటేల్ నమ్ముతున్నారు. పార్థివ్ పటేల్ ఆస్ట్రేలియాలో భారత క్రికెట్ జట్టు బాగా ఆడాలంటే, మూడవ బ్యాట్స్‌మన్ చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తాడని చెప్పారు. అంటే, భారత జట్టులో మూడవ బ్యాట్స్‌మన్ ఎలా ఆడుతున్నాడో దానిపైనే గెలుపు బాగా ఆధారపడి ఉంటుంది. ఆయన గతంలో ఆస్ట్రేలియా వెళ్లి ఆడినప్పుడు మంచి ప్రదర్శన చేశాడు. అయితే ఆ సమయంలో అతను ఓపెనర్ గా మాత్రమే ఆడాడు కానీ థర్డ్ లేదా ఫోర్త్ బ్యాటర్ గా ఈ ప్లేయర్ ఆడితే బెటర్ అని పార్థివ్ చెబుతున్నాడు. గతంలో ఆస్ట్రేలియాలో జరిగిన గబ్బా టెస్ట్ మ్యాచ్‌లో



భారత జట్టు గెలిచింది. ఆ మ్యాచ్‌లో శుభ్‌మాన్ గిల్ 91 పరుగులు చేశాడు. అంటే ఆయన ఆ ఒత్తిడి భరితమైన పరిస్థితుల్లో కూడా బాగా ఆడగలడని రుజువు అయింది. శుభ్‌మన్ గిల్ గతంలో ఆస్ట్రేలియా వెళ్లి ఆడినప్పుడు ఆరు ఇన్నింగ్స్‌లో 259 పరుగులు చేశాడు. అంటే ఆయన ఆస్ట్రేలియా పిచ్‌లకు అలవాటు పడిపోయాడు. శుభ్‌మన్ గిల్ ఇప్పుడు రెండవసారి ఆస్ట్రేలియా వెళ్లి ఆడుతున్నాడు. ఆస్ట్రేలియా పిచ్‌లు, వాతావరణం గురించి పూర్తి అవగాహన పెంచుకున్నాడు. అందుకే ఇప్పుడు ఆయన నుంచి మంచి పర్ఫామెన్స్ ఆశిస్తున్నారు. అలాగే ఈసారి గిల్ మూడవ బ్యాట్స్‌మన్‌గా ఆడుతున్నాడు. అంటే ఆయన జట్టుకు మంచి స్కోర్ చేసి ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఇకపోతే ఈ ప్లేయర్ లేకుండా టీమిండియా గెలవడం కష్టమే అని ఈ మాజీ క్రికెటర్ చేసిన కామెంట్ సోషల్ మీడియాలో అందరినీ షాక్‌కి గురి చేస్తున్నాయి.



## పాక్ బౌలర్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన వసీం అక్రమ్

ఛాంపియన్స్ ట్రోఫీలో పాకిస్థాన్ పై భారత్ విజయం సాధించింది. విరాట్ కోహ్లీ అద్భుతమైన సెంచరీ చేయడంతో టీమిండియా గెలుపొందింది. భారత ఓపెనర్ శుభ్ మన్ గిల్ ఔటై వెళ్తుండగా పాక్ బౌలర్ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్ అతడిని సాగనంపుతున్నట్టు సైగ చేయడాన్ని పాక్ మాజీ కెప్టెన్ వసీం అక్రమ్ అతడిపై విమర్శలు గుప్పించాడు. అద్భుతమైన బంతికి గిల్ ఔట్ కావడంతో అబ్రార్ సంబరాలు చేసుకున్నాడు. కానీ దేనికైనా సమయం సందర్భం కావాలని చురకలంటించారు. జట్టు గెలుస్తున్నప్పుడు సంబరాలు చేసుకుంటే పర్వాలేదు కానీ ఓటమి అంచుల్లో ఉన్నప్పుడు వికెట్ తీసి వినయంగా ఉండాలని సూచించారు. అబ్రార్ హేళన చేస్తున్నప్పుడు అతడికి చెప్పడానికి ఎవరు లేరని, ఆ సంబరం అన్నింటినీ కిల్ చేసిందని దుయ్యబట్టారు. ఐదు పరుగులకు ఏడు వికెట్లు తీసినప్పుడు తాను అర్థం చేసుకోగలను కానీ అబ్రార్ వ్యవహరించి తీరు సరిగా లేదని, టివిలో చూస్తున్నప్పుడు అలాగే కనిపించిందని వసీం అక్రమ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## యుపి 'సూపర్' విన్ మహిళల ప్రిమియర్ లీగ్‌లో తొలిసారి

మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపిఎల్)లో భాగంగా సోమవారం జరిగిన మ్యాచ్‌లో యుపి వారియర్స్ అదరగొట్టింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు (ఆర్‌సిబి)పై సూపర్ ఓవర్‌లో విజయం సాధించింది. సోమవారం మ్యాచ్‌లో ఇరు జట్లు నిర్ణీత ఓవర్లలో 180 పరుగులు చేయడంతో ఈ మ్యాచ్ సూపర్ ఓవర్‌కు దారితీసింది. డబ్ల్యూపిఎల్‌లో ఫలితం కోసం సూపర్ ఓవర్ నిర్వహించడం ఇదే మొదటిసారి. సూపర్ ఓవర్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన యుపి ఎనిమిది పరుగులు చేసింది. ఆర్‌సిబి తరుపున కిమ్ గ్రాత్ బౌలింగ్ చేయగా, యుపి నుంచి చినెల్లీ హెన్రీ, గ్రేస్ హరీస్ బ్యాటింగ్ చేశారు. హెన్రీ నాలుగు పరుగులు చేసి మూడో బంతికి అవుటయింది. దీంతో సూపర్ ఓవర్‌లో యుపి 1 వికెట్ నష్టానికి 8 పరుగులు చేసింది. కిమ్ గ్రాత్ ఒక వికెట్ తీసినా రెండు వైడ్లు వేయడం యుపికి కలిసి వచ్చింది. లక్ష్య చేధన కోసం ఆర్‌సిబి నుంచి సూపర్ ఓవర్‌లో స్మృతి మంధాన, రీచా ఘోష్ బ్యాటింగ్‌కు దిగారు. యుపి బౌలర్ ఎక్లెస్టోన్ కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో మంధాన %-% ఘోష్ జోడీ కేవలం నాలుగు పరుగులు మాత్రమే చేసింది. దీంతో యుపి వారియర్స్ విజయం సాధించింది. ఇంతకు ముందు మ్యాచ్‌లో టాస్ గెలిచిన యుపి ఫీల్డింగ్ ఎంచుకుంది. దీంతో బ్యాటింగ్‌కు దిగిన ఆర్‌సిబి 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 180 పరుగులు చేసింది. లక్ష్య చేధనలో యుపి కూడా 20 ఓవర్లలో 180 పరుగులకే ఆలౌటైంది. దీంతో సూపర్ ఓవర్ అనివార్యమైంది. ఎక్లెస్టోన్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.



## పాక్ జట్టుకు మైండ్ లేదు



పాకిస్థాన్ జట్టు న్యూజిలాండ్, భారత్ చేతిలో ఓటమి చెందడంతో సెమీస్ వెళ్లకుండానే ఇంటికి దారి పట్టింది. దీంతో పాక్ క్రికెట్ అభిమానులు, ప్రజలు ఆ దేశపు జట్టుపై విమర్శలు గుప్పించారు. ప్రపంచంలో క్రికెట్ జట్లన్నీ ఆరుగురు బౌలర్లతో ఆడుతున్నారని పాక్ మాత్రం ఐదుగురిని ఎందుకు ఎంపిక చేయలేదని పాక్ మాజీ బౌలర్ షోయబ్ అక్తర్ మండిపడ్డారు. బౌలర్లకు బదులుగా ఇద్దరు ఆల్ రౌండర్లతో ఆడటం సరైన నిర్ణయం కాదని, మెదడు లేని వాదని అని చురకలంటించారు. ఈ విషయంలో ఆటగాళ్లను నిందించలేమని, జట్టు మేనేజ్ మెంట్ బుర్ర తక్కువ పని చేసిందని ఎద్దేవా చేశారు. పాక్ తో జరిగిన మ్యాచ్ లో విరాట్ కోహ్లీ అద్భుతమైన సెంచరీ చేశాడని, కోహ్లీకి హ్యాట్సాఫ్ అని కితాబిచ్చాడు. వన్డే ఫార్మాట్ లో ఎదురులేని మొనగాడు కోహ్లీ అని షోయబ్ అక్తర్ ప్రశంసించారు. అతడు నిజాయతీ కలిగిన బ్యాట్స్ మెన్ కావడంతోనే 14000 మైలు రాయిని అధిగమించాడని, వంద సెంచరీలు చేయాలని ఆకాంక్షించాడు. భారత బ్యాట్స్ మెన్లు విరాట్, రోహిత్, గిల్ మాదిరిగా పాక్ బ్యాట్స్ మెన్లలో నైపుణ్యాలు లేవని షోయబ్ అక్తర్ ఎద్దేవా చేశారు. ఎటువంటి ప్లాన్ లేకుండానే పాక్ బరిలోకి దిగిందని ధ్వజమెత్తారు. పాక్ ఓడిపోతుందని ముందే తెలుసు కావునా ఈ ఓటమి తనని నిరాశకు గురి చేయలేదన్నాడు.

## సెమీస్‌కు న్యూజిలాండ్ బంగ్లాదేశ్‌పై కివీస్ గెలుపు

ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో ఆతిథ్య పాకిస్తాన్ జట్టు లీగ్ దశలోనే నిష్క్రమించింది. సోమవారం జరిగిన గ్రూప్-ఎ లీగ్ మ్యాచ్‌లో న్యూజిలాండ్ జట్టు ఆరు వికెట్ల తేడాతో బంగ్లాదేశ్‌పై ఘన విజయం సాధించింది. దీంతో వరుసగా రెండేసి విజయాలతో ఈ గ్రూప్ నుంచి భారత్, న్యూజిలాండ్ జట్లు సెమీస్‌కు చేరగా.. మరో లీగ్ మ్యాచ్ మిగిలి ఉండగానే పాకిస్తాన్, బంగ్లాదేశ్ జట్లు నిష్క్రమించాయి. ఇక బంగ్లాదేశ్‌తో సోమవారం జరిగిన గ్రూప్-ఎ రెండో లీగ్ మ్యాచ్‌లో న్యూజిలాండ్ బౌలర్లు అదరగొట్టారు. బ్రాస్‌వెల్(4/36), రూర్కె(2)48)కి తోడు హెన్రీ, జెమిసన్ ఒక్కో వికెట్‌తో చెలరేగారు. దీంతో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన బంగ్లా జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 236 పరుగులకే పరిమితమైంది. బంగ్లా కెప్టెన్ నజ్ముల్ హూస్సేన్ శాంటో(77) టాప్ స్కోరర్‌గా నిలవగా.. జాకర్ అలీ(45), రిషద్ హొస్సేన్(26) రాణించారు. మరో ఓపెనర్ తంజిద్ హొసైన్(24) కూడా ఫర్వాలేదనిపించారు. మెహిదీ హసన్(13), తౌహిద్(7), వికెట్ కీపర్ ముష్ఫికర్(2), మహ్మదుల్లా(4) నిరాశపరిచారు. లోయర్ ఆర్డర్ బ్యాటర్లు తస్కిన్(10), ముస్తాఫిజుర్(3) రాణించలేకపోయారు. స్వల్ప లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో న్యూజిలాండ్ టాపార్డర్ బ్యాటర్లు నిరాశపరిచారు. ఓపెనర్లు యంగ్(0) డకౌట్ కాగా.. కాన్వే(30), విలియమ్సన్(5) రాణించలేకపోయారు. దీంతో న్యూజిలాండ్ జట్టు 72పరుగులకే 3వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో భారత సంతతకి చెందిన కివీస్ మిడిలార్డర్ బ్యాటర్ రచిన్ రవీంద్ర(112) సెంచరీతో మెరిసాడు. 105బంతుల్లో 12ఫోర్లు, ఒక సిక్సర్ సాయంతో 112పరుగులు చేసి రిషాద్ హొసైన్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. ఆ తర్వాత పాకిస్తాన్‌పై సెంచరీతో రాణించిన లాథమ్ మరోసారి అర్ధసెంచరీతో మెరిసాడు. గ్లెన్ ఫిలిప్స్‌తో కలిసి మరో వికెట్ పడకుండా మ్యాచ్‌ను ముగించాడు. దీంతో న్యూజిలాండ్ జట్టు 46.1ఓవర్లలో 5వికెట్లు నష్టపోయి 240పరుగులు చేసి విజయం సాధించింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ బ్రాస్‌వెల్‌కు దక్కింది.



జై భీమ్ POWER OF PEOPLE

# ఫ్లాప్ హీరోయిన్ ఫేవరెట్



దేనికైనా టైం రావాలని పెద్దలు ఊరికే అనలేదు. కాకపోతే ఆ సమయం వచ్చేవరకు ఓపికగా ఎదురు చూడాలి. అది ఉండబట్టే చిరంజీవికి ఖైదీ, విజయ్ దేవరకొండకి అర్జున్ రెడ్డి లాంటి కెరీర్ మార్చేసిన సినిమాలొచ్చాయి. ఇప్పుడీ ప్రస్తావన ఎందుకంటే ఇటీవలే విడుదలైన డ్రాగన్ లో హీరోయిన్ గా నటించిన కయాదు లోహర్ గురించి. ప్రదీప్ రంగనాథన్ హీరోగా అశ్వత్ మారిముత్తు దర్శకత్వంలో వచ్చిన ఈ యూత్ ఎంటర్ టైనర్ తమిళంలో బ్లాక్ బస్టర్ దిశగా దూసుకుపోతోంది. తెలుగులో కొత్త రిలీజులను డామినేట్ చేసి పది కోట్లు వసూలు చేసేలా ఉంది. ఇంతకీ కయాదు లోహర్ ఫ్లాష్ బ్యాక్ ఏంటో చూద్దామా. 2022లో శ్రీవిష్ణు హీరోగా అల్లూరి వచ్చింది. పెద్ద డిజాస్టర్. ఆడియన్స్ మొదటి రోజే తిరస్కరించారు. దాంట్లో హీరో భార్యగా నటించింది ఎవరో కాదు ఈ కయాదు లోహరే. ఆ తర్వాత ఒక మరాఠీ, ఇంకో మలయాళం సినిమా చేసింది కానీ అవేమంత పేరు తీసుకురాలేదు. ఈ మూడేళ్ళ కాలంలో సరైన అవకాశం కోసం ఎదురు చూసింది. కట్ చేస్తే ఎందరో హీరోయిన్లు చేయమంటూ వద్దనుకున్న డ్రాగన్ కి ఎస్ చెప్పింది. తీరా చూస్తే ఇదే పాత్ర హైలైట్స్ లో ఒకటిగా నిలిచింది. డబ్బున్న అమ్మాయిగా అందం చందం రెండూ సరిగ్గా చూపించడంతో ఒక్కసారిగా ఈ అమ్మాయి డిమాండ్ పెరిగిపోయింది. తమిళంలో మంచి ఆఫర్లు వస్తుండగా తాజాగా విశ్వక్ సేన్ ఫంకీలో తననే ఎంచుకున్నట్టు లేటెస్ట్ అప్డేట్. కయాదు లోహర్ స్వరాష్ట్రం అస్సాం. బీకాం చదువు అయ్యాక నటి కావాలనే ఉద్దేశంతో మోడలింగ్ ఎంచుకుని ముంబై వచ్చేసింది. ప్రస్తుతం పూణేలో నివాసం ఉంటోంది. 2011 కన్నడ సినిమా ముగిలిపేటెలో డెబ్యూ చేసింది.

## యష్ తీసుకున్నది చాలా పెద్ద రిస్క్


కెజిఎఫ్ 2 తర్వాత చాలా గ్యాప్ తీసుకుని యష్ చేస్తున్న టాక్సిక్



షూటింగ్ పెద్దగా బ్రేకులు లేకుండా నిర్విరామంగా జరుగుతోంది. కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో సమాంతరంగా రెండు వెర్షన్లు షూట్ చేయాలని నిర్ణయించుకుని దానికి అనుగుణంగానే చిత్రీకరణ జరుపుతున్నట్టు ప్రకటించడం హాట్ టాపిక్ గా మారింది. ఇక్కడ రిస్క్ అనడానికి కారణాలున్నాయి. ఒకే కథను రెండు భాషల్లో ఒకేసారి తీస్తున్నప్పుడు నిర్మాణ పరంగా వ్యయం పెరుగుతోంది. గతంలో మహేష్ బాబు స్పైడర్, నాగార్జున శాంతి క్రాంతి లాంటివి ఇలా చేసే ప్రతికూల ఫలితాలు అందుకున్నాయి. ధనుష్ సార్ ఒకటే ఈ ట్రెండ్ కు ఎదురీది హిట్టు కొట్టింది. మరొక ముఖ్యమైన విషయం ఏంటంటే టాక్సిక్ ని ఇంగ్లీష్ లో తీయడం వల్ల కలిగే ప్రయోజనం ఏంటనేది ఖచ్చితంగా చెప్పలేం. ఎందుకంటే ఒరిజినల్ వెర్షన్లు బాగుంటే యధాతథంగా అక్కడి ఆడియన్స్ చూస్తారని రాజమౌళి నిరూపించారు. జేమ్స్ క్యామరూన్, స్టీవెన్ స్పీల్బర్గ్ మన ఆర్ఆర్ఆర్ ని సబ్ టైటిల్స్ లో చూసే శభాష్ అని మెచ్చుకున్నారు. ఆస్కార్ అకాడమీ కూడా అదే చేసింది. అలాంటప్పుడు ప్రత్యేకంగా హాలీవుడ్ వెర్షన్ ని తీయడం వల్ల యాష్ ఆశిస్తున్నది ఏంటో అంతు చిక్కడం లేదు. ఒకవేళ ఇంటర్నేషనల్ మార్కెట్ అనుకున్నా దానికి డబ్బింగ్ చేసి మంచి రిలీజ్ దక్కేలా చూసుకుంటే చాలు కదా. ఆ మధ్య యష్ పుట్టినరోజు సందర్భంగా వదిలిన టీజర్ కు మిశ్రమ స్పందన దక్కింది. పెద్దగా ఏమి లేదంటూ విమర్శకులు పెదవి విరిచారు. దర్శకురాలు గీతూ మోహన్ దాస్ ఇప్పటిదాకా కమర్షియల్ హీరోని హ్యాండిల్ చేయలేదు. ఎన్నో అవార్డులు దక్కించుకున్న కంటెంట్లు ఇచ్చారు కానీ ఏం చెప్పి యష్ ని ఒప్పించారనేది పెద్ద పజిలే.

## నేనేమన్నానో అన్షుకు అర్థం కాలేదు

సినిమా చూపిస్త మావ, నేను లోకల్, హలో గురూ ప్రేమ కోసమే, ధమాకా చిత్రాలతో వరుస హిట్లు కొట్టిన దర్శకుడు త్రినాథరావు నక్కిన. ఆయన్నుంచి రాబోతున్న కొత్త చిత్రం.. మజాకా. ఈ సినిమా టీజర్ లాంచ్ కార్యక్రమంలో త్రినాథరావు చేసిన వ్యాఖ్యల మీద పెద్ద దుమారమే రేగింది. ఈ చిత్రంతోనే టాలీవుడ్లోకి రీఎంట్రీ ఇచ్చిన మన్మథుడు హీరోయిన్ అన్షును ఉద్దేశించి మాట్లాడుతూ.. కొంచెం బరువు పెరగాలని, సైజులు పెంచాలని.. లేకుంటే తెలుగు ప్రేక్షకులు ఒప్పుకోరని త్రినాథ రావు చేసిన కామెంట్ వివాదానికి దారి తీసింది. దీని మీద సోషల్ మీడియాలో తీవ్ర వ్యతిరేకత రావడంతో త్రినాథరావు తన వ్యాఖ్యలపై క్షమాపణ చెబుతూ ఒక వీడియో రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా తన వ్యాఖ్యలపై త్రినాతరావు మరోసారి స్పందించాడు. తాను ఉద్దేశవపూర్వకంగా ఆ వ్యాఖ్యలు చేయలేదని.. తెలియక జరిగిన తప్పు అదని ఆయన వ్యాఖ్యానించాడు. ఈ వివాదం తన కుటుంబాన్ని ఎంతో బాధ పెట్టినట్లు త్రినాథరావు వెల్లడించాడు. ”నేను కావాలని ఆ కామెంట్స్ చేయలేదు. అక్కడున్న మీడియా వాళ్లను నవ్వించాలని అలా మాట్లాడా. కావాలని చేస్తే అది తప్పు అవుతుంది. తప్పు చేసినపుడు ఏ శిక్షకైనా సిద్ధమే. తర్వాత ఆలోచిస్తే నేను మాట్లాడింది కరెక్ట్ కాదు కదా అని నాకే అనిపించింది. అందుకే సారీ చెబుతూ వీడియో రిలీజ్ చేశాను. నిజానికి నేనేం మాట్లాడానో అన్షుకు అర్థం కాలేదు. దీని మీద వివాదం చెలరేగడంతో ఏం జరిగిందో ఫోన్ చేసి అడిగి తెలుసుకుంది. విషయం మొత్తం తనకు వివరించా. ఆమె అర్థం చేసుకుంది. ఈ గొడవ వల్ల మా అమ్మ బాగా డిస్టర్బ్ అయింది. ఒక్క మాటతో మంచి పేరు చెడిందని ఆవేదన చెందింది.




## ఆస్కార్ విజేతలు వీరమల్లుని కొల్లగొట్టేశారా



మూడేళ్ళకు పైగా నిర్మాణంలో ఉన్న హరిహర వీరమల్లు రెండో ఆడియో సింగల్ వచ్చేసింది. కొల్లగొట్టినాదిరో అంటూ సాగే పాటను ఆస్కార్ విజేతలు కీరవాణి స్వరపరచగా చంద్రబోస్ సాహిత్యం అందించారు. ట్యూన్ క్యాచీగా ఉంది. అయితే ఇది ఇప్పుడు చిత్రీకరించింది కాదని పవన్ లుక్స్ చూస్తే అర్థమైపోతుంది. అనసూయ, నిధి అగర్వాల్, పూజిత పొన్నాడలు సైతం ఆశ్చర్యపోయేలా కనిపించారు. జానపద స్టైల్ లో బీట్స్ మిక్స్ చేస్తూ కంపోజ్ చేసిన విధానం క్రమంగా కనెక్ట్ అయ్యేలా ఉంది. ముఖ్యంగా వీరమల్లుగా పవన్ వేషధారణ చాలా కాలంగా ఆకలితో ఉన్న అభిమానులకు సంతోషం కలిగించేలా ఉంది. ఏళ్ళ తరబడి శ్రమకు ఫలితం దక్కే క్షణాలు వచ్చాయని నిధి అగర్వాల్ ట్వీట్ చేయడం గమనార్హం. బజ్ విషయంలో పోరాడుతున్న హరిహర వీరమల్లుకి ఇప్పుడు చేయబోయే ప్రతి ప్రమోషన్ చాలా కీలకం. మార్చి 28 విడుదల గురించి వీడియో చివర్లో లేకపోవడం కొంత అనుమానం రేకెత్తించేలా ఉన్నా బయటికిస్తున్న సమాచారంలో మాత్రం రిలీజ్ డేట్ లో ఎలాంటి మార్పు ఉండదని టీమ్ నొక్కి వక్కాణిస్తోంది. సాంగ్ పోస్టర్ లో కూడా మార్చ్ 28 అలానే ఉండడంతో రిలీజ్ డేట్ లో ఎటువంటి మార్పు లేదని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. ఈ ఆల్బమ్ కున్న మరో ప్రత్యేకత మొదటిసారి పవన్ కళ్యాణ్ %-% కీరవాణి కలయిక జరగడం. పాతిక సినిమాలకు పైగా ప్రయాణంలో ఈ మెగా పవర్ కాంబో కుదరకపోవడం ఆశ్చర్యమే. సో ఈ పాట రీచ్ ఏ స్థాయిలో ఉంటుందనేది ఇంకొద్ది రోజులు వేచి చూడాలి. సోషల్ మీడియాని ప్రామాణికంగా చూసుకుంటే రీల్స్, రీమిక్స్, ట్వీట్లు, పోస్టులు ఎన్ని వేలు లక్షల్లో వస్తాయనే దాన్ని బట్టి ఛార్ట్ బస్టర్ స్టేటస్ ఆధారపడి ఉంటుంది. ఇక పబ్లిసిటీలో కీలకమైన ట్రైలర్ ఎప్పుడు వస్తుందనే దాని గురించి ఫ్యాన్స్ వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు. క్రిష్ అధిక భాగం, మిగిలింది జ్యోతికృష్ణ దర్శకత్వం వహించిన ఈ హిస్టారికల్ డ్రామాలో మొదటి భాగం స్వోర్డ్ వర్సెస్ స్పిరిట్ ఈ ఏడాది విడుదల కానుండగా రెండో భాగం ఓజి తర్వాతా లేక అంతకన్నా ముందా అనేది ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

## ప్రభాస్ స్నేహితుడు రీమేక్ వద్దంటున్నాడు



మళయాలం స్టార్ హీరో పృథ్విరాజ్ సుకుమారన్ అంతకు ముందు ఎన్ని సినిమాలు చేసినప్పటికీ సలార్ విలన్ వరదరాజ మన్నార్ గానే మనకు దగ్గరయ్యాడు. తర్వాత ది గోట్ లైఫ్ ఆడు జీవితం లాంటివి ప్రశంసలు తెచ్చుకున్నా తెలుగులో ఆడలేదు. తనో దర్శకుడన్న సంగతి తెలిసిందే. చిరంజీవి గాడ్ ఫాదర్ ఒరిజినల్ వెర్షన్ లూసిఫర్ తీసి వంద కోట్లకు పైగా బాక్సాఫీస్ కలెక్షన్లు కొల్లగొట్టింది ఇతనే. దీనికి సీక్వెల్ ఎల్2 ఎంపురాన్ మార్చి 27 విడుదలవుతోంది. తెలుగు తమిళం కన్నడతో సహా ఇతర భాషల్లోనూ ఒకేసారి సమాంతరంగా రిలీజ్ చేసేందుకు రంగం సిద్ధం చేశారు. మరి పొరపాటు ఏంటనుకుంటున్నారా. ఎల్2 ఎంపురాన్ రీమేక్ హక్కులు ఎవరికి ఇవ్వనని పృథ్విరాజ్ చెబుతున్నట్టు మల్లువుడ్ టాక్. అవసరం లేని మార్పులు చేసి చెడగొడుతున్నారని భావించి, దాని బదులు డబ్బింగ్ వెర్షన్ నే మరింత మెరుగ్గా మార్కెటింగ్ చేసుకుంటే ఫలితాలు బాగుంటాయని భావించి ఆ మేరకు బలమైన ప్రమోషన్లు ప్లాన్ చేస్తున్నారని సమాచారం. ఎల్2 ఎంపురాన్ లో చాలా పెద్ద క్యాస్టింగ్ ఉంది. ప్రముఖ హాలీవుడ్ నటుడు జెరోమ్ ఫ్లైని ముఖ్యమైన పాత్ర కోసం తీసుకొచ్చారు. గేమ్స్ అఫ్ థ్రోన్స్ అభిమానులకు ఇతను బాగా సుపరిచితం. మోహన్ లాల్, పృథ్విరాజ్ తో పాటు క్రేజీ క్యాస్టింగ్ ఇందులో పెద్దదే ఉందట. ఎల్2 ఎంపురాన్ కు తెలుగులో హరిహర వీరమల్లు, రాబిన్ హుడ్, మ్యాడ్ స్క్వేర్ పోటీ ఉంది. వీటిలో ఎవరైనా తప్పుకునే లేదా వాయిదా వేసుకునే అవకాశాలు కొట్టిపారేయలేం. విక్రమ్ వీర ధీర శూరన్ పార్ట్ 2 సైతం అదే డేట్ మీద కన్నేసింది.